www.jananinadam.com

Follow :

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం


తెలుగు దినపత్రిక

జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను, సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460

సంపుటి: 1 సంచిక: 284 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | మంగళ వారం 20-05- 2025 | పేజీలు : 8 | వెల : రూ.2.00



భారత్ ఏమైనా ధర్మసత్రమా?

## 140 కోట్లమందితో అవస్థ పడుతున్నాం..

శీలంక వ్యక్తికి సుప్రీంకోర్టు ఘాటు ప్రశ్న

- శ్రీలంక శరణార్థి అభ్యర్థనను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు
- భారత్ ప్రపంచ శరణార్థులకు ధర్మశాల కాదని స్పష్టం
- 140 కోట్ల జనాభాతో మేమే సతమతమవుతున్నామన్న జస్టిస్ దత్తా
- ఆర్టికల్ 19 హక్కులు కేవలం భారత పౌరులకేనని ఉద్ఘాటన

2వ పేజీలో...



## సౌర విద్యుదుత్పత్తితో ఆదాయం

2వ పేజీలో...

మహబూబ్‌నగర్ , : సౌర విద్యుత్‌తో ఆదివాసులు ఆదాయం మరింత మెరుగు పరుచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఅన్నారు. అమ్రాబాద్ ఇందిర సౌర గిరి జల వికాసం పథకంలో భాగంగా రైతులకు సోలార్ పంపు సెట్లు ఉచితంగా ఇస్తామని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా మన్ననూరు ఐటీడీఏ పరిధిలో ని అమ్రాబాద్ మండలం మాచారంలో ఈ పథకాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. రైతులకు 5, 7.5 హెచ్‌పీ పంపుసెట్లు ఇస్తామన్నారు. అచ్చంపేటను మోడల్ నియోజకవర్గంగా మారుస్తామని సీఎం ప్రకటించారు. ఈ నియోజకవర్గంలో వంద రోజుల్లో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యుత్ పంపుసెట్ల స్థానంలో వీటిని బిగిస్తారని, ఇందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

- ఆదివాసుల అభివృద్దే లక్ష్యం
- అచ్చంపేట'ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం
- 6.63 లక్షల ఎకరాల పోటు పట్టాలు
- సీఎం రేవంత్ రెడ్డి





బెంగళూరులో వర్ష

## బీభత్సం..

### నీట మునిగిన టెక్ నగరం..

బెంగళూరు: దేశవ్యాప్తంగా గత కొన్ని రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా, టెక్ నగరం బెంగళూరు ను భారీ వర్షం ముంచెత్తింది. ఆదివారం రాత్రి సోమవారం తెల్లవారు జామున మధ్య కుండపోత వర్షం కురిసింది. దాదాపు ఆరు గంటలకుపైగా ఏకధాటిగా కురిసిన కుండపోత వర్షానికి నగరం మొత్తం నీట మునిగింది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయ మయ్యాయి. అనేక ప్రాంతాల్లోని ఇళ్లలోకి వర్షపు నీరు వచ్చి చేరింది.

2వ పేజీలో...





పాకిస్థాన్ తో యుద్ధంలో ఎన్ని విమానాలు

## కోల్పోయామో చెప్పండి

2వ పేజీలో...

- ఆపరేషన్ సిందూర్ ప్రారంభానికి ముందే పాకిస్థాన్ కు సమాచారం అందించారన్న రాహుల్
- దీని వల్ల మన వైమానికి దళం ఎన్ని విమానాలో కోల్పోయిందో చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్

ప్రాణాలు పోయాక పరిహారం ప్రకటించడం

## కాదు

ప్రాణనష్టం జరగకుండా చూడండి..
సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ హితవు

హైదరాబాద్,: అందాల పోటీల మీద పెట్టిన శ్రద్ధ.. మౌలిక వసతుల కల్పనపై పెడితే బాగుంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్లు, మాస్కులు, ఫైరింజన్‌లో నీళ్లు ఉంటే గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో ప్రాణనష్టం తప్పదేని అన్నారు. ఫైర్ బ్రిగేడ్‌కు సరైన మాస్కులు లేకపోవడంతో వాళ్లు లోపలికి వెళ్లి బాధితులను కాపాడుకోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.



2వ పేజీలో...



కబ్జాదారుల పీడ వదిలించిన


## హైడ్రా

డైమండ్ ఎస్టేట్ లే ఔట్‌లో ఆక్రమణల కూల్చివేత
కోర్టు తీర్పు మేరకు చర్యలు తీసుకున్న అధికారులు

హైదరాబాద్,మే19 : భాగ్యనగరంలో మరోసారి హైడ్రా కూల్చివేతలు కొనసాగాయి. హైదర్‌నగర్ లో ఉద్రిక్తతల నడుమ హైడ్రా కూల్చివేతలు జరిగాయి. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేసారు. దీంతో స్థానికులు, హైడ్రా సిబ్బందికి వాగ్వాదం నెలకొంది. హైదర్‌నగర్‌లో భారీగా పోలీసులు మోహరించారు. కూకట్‌పల్లి పరిధి హైదర్‌నగర్‌లోని డైమండ్ ఎస్టేట్ లేఅవుట్‌ను ఆక్రమణదారుల చెర నుంచి హైడ్రా విడిపించింది.



కాళేశ్వరం: అరకొర సౌకర్యాల నడుమ కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాలు ఐదో రోజుకు చేరుకున్నాయి. సోమవారం సందర్భంగా కాళేశ్వర క్షేత్రానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసి సైకత లింగాలకు పూజలు చేస్తున్నారు. కాళేశ్వర ముక్తేశ్వరుడు, శుభానంద దేవిని దర్శించుకునేందుకు బారులు తీరారు. రద్దీకి తగినవిధంగా ఏర్పాట్లు లేకపోవడంతో భక్తుల ఇబ్బందులు తప్పడంలేదు. పుష్కర ఘాట్ల వద్ద స్నానాలు చేయడానికి, దుస్తులు మార్చుకోవడానికి మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక దర్శనాలకోసం క్యూలైన్లలో భక్తులకు ఇక్కట్లు తప్పడంలేదు.



ఐదో రోజు సరస్వతీ

## పుష్కరాలు..

కాళేశ్వరానికి పోటెత్తిన భక్తులు



2వ పేజీలో...

## అద్భుత క్షేత్రం కాళేశ్వరం..

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

# అద్భుత క్షేత్రం కాళేశ్వరం...



జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి మే 19: కాళేశ్వరాన్ని అద్భుతమైన అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అందాల పోటీలపై ఉన్న శ్రద్ద రాష్ట్ర ప్రభుత్వానికి పుష్కర ఏర్పాట్లపై లేదని విమర్శించారు. కాళేశ్వరం పుష్కర ఘాట్ లో పుష్కర స్నానమాచరించి ముక్తేశ్వరుడిని సోమవారం బండి సంజయ్ కుమార్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.... కుంభమేళాలో 50 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిధ్యమిచ్చామని తెలిపారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు రూ.35 కోట్లు మాత్రమే కేటాయించారని అట్టి నిధులు సరిపోవని ఇంకొన్ని నిధులు కేటాయించాలన్నారు. కుంభమేళా సందర్భంగా 50 కోట్ల మంది భక్తులకు కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన ఆతిధ్యమిచ్చిందని, కాళేశ్వరం పుష్కరాలకు విచ్చేసే 50 లక్షల మందికి ఆతిథ్యం ఇవ్వాలని అన్నారు. సోమవారం మధ్యాహ్నం కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సతీమణి బండి అపర్ణతో

మొదటిపేజీ తరువాయి...

కలిసి కాళేశ్వరం విచ్చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నతాధికారులు కేంద్ర సహాయ మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి సంజయ్ కి పోలీస్ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య బండి సంజయ్ దంపతులు సరస్వతి నదీమ తల్లి పుష్కర స్నానాన్ని ఆచరించారు. అక్కడి నుండి నేరుగా సరస్వతి మాతను, శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దంపతులకు పూజారులు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా ఈరోజు కాళేశ్వరం విచ్చేసి పుష్కర స్నానం ఆచరించడం చాలా సంతోషంగా ఉందని, గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమని, 12 ఏండ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు హాజరై స్నానమాచరించడం ఆనందంగా ఉందని అన్నారు. దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని, వారి కష్టాలన్నీ తొలగిపోవాలని, నరేంద్రమోదీ నాయకత్వంలో దేశానికి మరింతగా సేవలందించేలా దీవించాలని ఆ స్వామివారిని ప్రార్ధించినట్లు ఆయన తెలిపారు. సరస్వతి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం రు. 35 కోట్లు మాత్రమే కేటాయించినట్లు తెలిపారు. ఉత్తర ప్రదేశ్ లో నిర్వహించిన కుంభమేళా సందర్భంగా 60 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిథ్యం ఇచ్చామని అన్నారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులందరి కోర్కెలు తొలగిపోవాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నా నని అన్నారు. కాళేశ్వరం చాలా పవర్ ఫుల్ ప్లేస్ అని తెలిపారు. కాళేశ్వరంను అద్భుతమైన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నాని తెలిపారు.

# ఐదో రోజు సరస్వతీ పుష్కరాలు..

మొదటిపేజీ తరువాయి...

పుష్కరాల్లో భక్తుల అష్టకష్టాలు: కాళేశ్వరంలో సర్వస్వతీ పుష్కరాల నిర్వహణ సరిగా లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం ధర్మదర్శనం కోసం నిలబడిన భక్తుల క్యూలైన్ ఎంతకూ కదలకపోవడం.. అధికారి పార్టీ నాయకులు తమ అనుచరులు, బంధువులకు నేరుగా గర్భగుడిలోకి తీసుకెళ్లి దర్శనం కల్పించడం వంటి చర్యలతో భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. పోలీసులు సైతం అత్యుత్సాహాన్ని ప్రదర్శించడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సహనం నశించిన భక్తులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. క్యూ లైన్‌లో నుంచి బయటికి వచ్చి తోసుకుంటూ ప్రధాన ద్వారం ద్వారా గర్భగుడిలోకి చొచ్చుకెళ్లారు. ఈ క్రమంలో పోలీసులు మిగిలిన వారిని అడ్డుకుని క్యూలైన్ ద్వారా పంపారు. తోపులాటలో పలువురు చిన్నారులు, వృద్ధులు సొమ్మసిల్లి పడిపోయారు.పోటెత్తిన భక్తజనం: పుష్కరాల్లో భాగంగా నాలుగో రోజైన ఆదివారం భక్తులు పోటెత్తారు. సెలవు రోజు కావడంతో ఉద్యోగులు, ఇతర రాష్ట్రాల ప్రజలు పెద్ద సంఖ్యలో



తరలివచ్చారు. సుమారు రెండు లక్షల మంది వచ్చి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆదివారం ట్రాఫిక్ జామ్ కావడంతో సుమారు మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఆదివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుధ, సినీ నటుడు రాజేంద్రప్రసాద్ పుష్కర స్నానం ఆచరించి ప్రత్యేక పూజలు చేశారు. పుష్కర ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన హెలికాప్టర్ జాయ్ రైడింగ్‌ను కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించి ఏరియల్ సర్వే చేశారు.

# ప్రాణాలు పోయాక పరిహారం ప్రకటించడం కాదు..

మొదటిపేజీ తరువాయి...

125 సంవత్సరాల నుంచి చార్మినార్ దగ్గర ఉంటున్న అగర్వాల్ కుటుంబంలో 17 మంది చనిపోవడం హైదరాబాద్ చరిత్రలోనే విషాదకరమని అన్నారు. బాధిత కుటుంబసభ్యులకు రూ.25లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదం విషయంలో బాధిత కుటుంబసభ్యులు ఎవర్నీ నిందించడం లేదని కేటీఆర్ అన్నారు. కానీ వారు కొన్ని విషయాలను మాత్రం చెప్పారని తెలిపారు. ఫైర్ బ్రిగెడ్లు నీళ్ళ, సరైన మాస్కులు లేకుండా లోపలికి వచ్చారని, సరైన మాస్కులే లేకపోవడంతో వారు లోపలికి వెళ్లలేకపోయారని తెలిపారు. అంబులెన్స్‌ల్లో కూడా ఆక్సిజన్ సిలిండర్లు, మాస్కులు లేకపోవడం దారుణమని మండిపడ్డారు. ఫైరింజన్, అంబులెన్స్‌లో కనీస సదుపాయాలు ఉంటే కొన్ని ప్రాణాలు అయితే బతికేవని బాధిత కుటుంబసభ్యులు అంటున్నారు. తమకు జరిగిన నష్టం రాబోయే రోజుల్లో ఎవరికీ జరగకూడదని వారు కోరుకుంటున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఎవరు చనిపోకుండా చూడమని కోరామన్నారు. తాను రాజకీయం చేయడానికి రాలేదని.. ఎవరినీ విమర్శించడం లేదని కేటీఆర్ తెలిపారు.కానీ ఎండాకాలం వచ్చిందంటే మున్సిపల్ శాఖ మంత్రి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణ, ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన చర్యల మీద రివ్యూ సమావేశం పెట్టుకోవాలని సూచించారు. పాతబస్తీ అత్యధిక జనసాంద్రత ఉన్న ప్రదేశం. ఏదైనా ప్రమాదం జరిగితే ఫైరింజన్లు, అంబులెన్స్ లు రావడానికి కూడా వీలుకాలేదని అన్నారు. అధికారులకు నిరంతరం ట్రైనింగ్ ఇవ్వాలని.. తరుచుగా మాక్ డ్రిల్స్ నిర్వహించాలన్నారు. కానీ ఇవేవి జరగలేదని.. ఇది మంచిది కాదని చెప్పారు. అంబులెన్స్‌లు వచ్చినయి కాని అందులో ఆక్సిజన్ సిలిండర్లు, మాస్కులు లేకపోవడంతోనే ఎక్కువ ప్రాణ నష్టం జరిగిందని తెలిపారు. ఎనిమిది మంది చిన్నారులు తమ కళ్లముందే చనిపోయారని చెబుతున్నారని అన్నారు. ప్రాణాలు పోయిన తర్వాత నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవడం కాకుండా భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణనష్టం జరగకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. అందాల పోటీల మీద పెట్టిన శ్రద్ధ ఇలాంటి వాటిపై కూడా పెట్టాలని.. అందాల పోటీలపై పెట్టే ఖర్చు ఇలాంటి సందర్భాల్లో ఉండాల్సిన మౌలిక సదుపాయాలపై పెట్టాలని సూచించారు. రేవంత్ రెడ్డి దగ్గరనే హెూం, మున్సిపల్ శాఖలు ఉన్నాయని గుర్తుచేశారు. సంఘటన స్థలం దగ్గరికి రేవంత్



రెడ్డి వస్తే బాగుండేదని అన్నారు. ఐదు లక్షల నష్టపరిహారం సరిపోదని.. ఇంటికి, వ్యాపారానికి తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు.. 125 సంవత్సరాల నుంచి హైదరాబాద్‌లో ఉంటున్న అగర్వాల్ కుటుంబం మళ్లీ తమ వ్యాపారం ప్రారంభించుకోవడానికి ప్రభుత్వం సహకరించాలన్నారు. బాధిత కుటుంబానికి రూ. 25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ తరపున కూడా ఆదుకునే ప్రయత్నం చేస్తాము. రాజకీయం చేయడానికి రాలేదు. ఇలాంటి కడుపు కోత ఇంకెవరికి రాకూడదని వచ్చాను. ప్రభుత్వం మానవత్వంతో స్పందించాలని కోరారు.

## పాకిస్థాన్ తో యుద్ధంలో ఎన్ని విమానాలు కోల్పోయామో చెప్పండి

మొదటిపేజీ తరువాయి...

ఢిల్లీ,: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తూ, పాకిస్థాన్‌కు ముందస్తు సమాచారం ఇచ్చారన్న ఆరోపణలపై ఆయనను నిలదీశారు. ఈ వ్యవహారంలో భారత వైమానిక దళం ఎన్ని విమానాలను కోల్పోయిందో చెప్పాలని రాహుల్ గట్టిగా ప్రశ్నించారు.

ఆపరేషన్ సిందూర్ దాడి ప్రారంభానికి ముందే పాకిస్థాన్‌కు సమాచారం చేరవేయడం నేరమని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ విషయంలో జైశంకర్ మౌనం వహించడం కేవలం సమాచారాన్ని వెల్లడించకపోవడం మాత్రమే కాదని, అది విపత్కర పరిణామం అని రాహుల్ తన పోస్టులో పేర్కొన్నారు. "మరోసారి అడుగుతున్నాను, పాకిస్థాన్‌కు ముందే సమాచారం తెలియడం వల్ల మనం ఎన్ని విమానాలు కోల్పోయాం?" అని జైశంకర్‌ను సూటిగా ప్రశ్నించారు. రెండు రోజుల క్రితం చేసిన పోస్టుకు కొనసాగింపుగా ఈ తాజా ట్వీట్ చేశారు.

# బెంగళూరులో వర్ష బీభత్సం..

మొదటిపేజీ తరువాయి...



ప్రధాన రహదారులన్నీ నదులను తలపిస్తున్నాయి. కర్ణాటక రాష్ట్ర విపత్తు పర్యవేక్షణ విభాగం ప్రకారం.. కెంగేరిలో అత్యధికంగా 132 మి.మీ. వర్షపాతం నమోదు కాగా, బెంగళూరు ఉత్తర భాగంలోని వడేరహళ్లిలో 131.5 మి.మీ వర్షపాతంతో రెండో స్థానంలో నిలిచింది. చాలా ప్రాంతాల్లో రాత్రిపూట 100 మి.మీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. స్థానిక వాతావరణ కేంద్రం ప్రకారం.. సోమవారం ఉదయం 8.30 గంటలకు గత 24 గంటల్లో బెంగళూరు నగరంలో సగటు వర్షపాతం 105.5 మి.మీ.గా రికార్డైంది. ప్రసిద్ధ సిల్క్ బోర్డ్ జంక్షన్, బొమ్మనహళ్లి, హెచ్‌ఆర్‌బీఆర్ లేఅవుట్‌లను వర్షం ముంచెత్తింది. ఈ ఏడాది బెంగళూరులో ఇదే అత్యధిక వర్షపాతంగా నగర వాసులు పేర్కొంటున్నారు. నగరంలో వర్షం సృష్టించిన బీభత్సానికి సంబంధించిన వీడియోలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తున్నారు. వరద నీటి ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే బీ బసవరాజ్.. సాయి లేఅవుట్‌లోని ప్రభావిత ప్రాంతాన్ని ఈ ఉదయం జేసీబీపై ఎక్కి సందర్శించారు. మరోవైపు బెంగళూరులో గురువారం వరకు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.

# సౌర విద్యుదుత్పత్తితో ఆదాయం

మొదటిపేజీ తరువాయి...

సౌర విద్యుత్ ఉత్పత్తి గిరిజనులు ఆదాయం పొందాలని సూచించారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అటవీ హక్కుల చట్టం కింద 6.63 లక్షల ఎకరాల విస్తీర్ణాని కి (2.30 లక్షల మంది ఎస్టీ రైతులకు) పోడుపట్టాలు మంజూరయ్యా యి. ఇందులో విద్యుత్తు సౌకర్యం లేని 6 లక్షల ఎకరాలకు ఈ పథకాన్ని వర్తింపజేస్తారు. గిరిజన రైతుకు రెండున్నర ఎకరాల కన్నా ఎక్కువ భూమి ఉంటే సింగిల్ యూనిట్, అంతకు తక్కువగా ఉంటే సమీప రైతులను కలిపి బోర్వెల్ యూజర్ గ్రూపుగా ఏర్పాటు చేస్తారు. ఈ నెల 25 వరకు మండలాల వారీగా అర్హులైన ఎస్టీ రైతులను గుర్తించి, జూన్ 10 వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన, భూగర్భ జలాల సర్వే తదితర పనుల్ని గిరిజన సంక్షేమశాఖ చేపడుతుంది. జూన్ 25 నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు భూముల అభివృద్ధి, బోరుబావుల తవ్వకం, సోలార్ పంపుసెట్ల ఏర్పాటు తదితర పనుల్ని పూర్తి చేస్తారు. తొలి ఏడాదికి 10 వేల మంది రైతులకు చెందిన 27.184 ఎకరాలను సాగులోకి తీసుకువచ్చేందుకు దాదాపు రూ.600 కోట్లు ఖర్చు చేయనున్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం..

## విద్యుత్ షాక్ తో నంచర్ల గ్రామంలో రైతు మృతి







పెగడపల్లి (ధర్మపురి) :మే 19 : జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నంచర్ల గ్రామానికి చెందిన 40 సంవత్సరాల వయస్సు గల ఎడ్ల రాజేందర్ రెడ్డి అనే రైతు ఎస్ ఎస్ 1 విద్యుత్ ట్రాన్సుఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తగిలి సోమవారం మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. నంచర్ల గ్రామంలోని ఎస్ ఎస్ 1 విద్యుత్ ట్రాన్సుఫార్మర్ గడ్డితీగతో అల్లుకొని ఉన్న తీరు చూస్తే విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతుంది. విద్యుత్ ట్రాన్సుఫార్మర్ కు గడ్డితీగ అల్లుకొని ఉండడంతో రైతుల వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారులకు రైతులు మొర పెట్టుకున్నా స్పందించలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్ఫార్మర్ వద్ద అల్లుకున్న గడ్డితీగను తొలగించుమని విద్యుత్ సిబ్బంది రైతులకు చెప్పడంతో, సోమవారం విద్యుత్ సిబ్బంది సమక్షంలో విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్తు తీగను తొలగిస్తున్న క్రమంలోనే ఎడ్ల రాజేందర్ రెడ్డి కి విద్యుత్తు షాకు తగిలి మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. ఎడ్ల రాజేందర్ రెడ్డి మృతికి కారణమైన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, మృతుని కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# 140 కోట్లమందితో అవస్త పడుతున్నాం..

మొదటిపేజీ తరువాయి...

ఢిల్లీ,: "ప్రపంచంలోని శరణార్థులందరికీ ఆశ్రయం కల్పించడానికి భారతదేశం ఏమీ ధర్మసత్రం కాదు. ఇప్పటికే 140 కోట్ల జనాభాతో మేం ఇబ్బందులు పడుతున్నాం. విదేశీ పౌరులందరినీ చేర్చుకోవడానికి ఇది ధర్మశాల కాదు," అంటూ సుప్రీంకోర్టు ఓ శ్రీలంక జాతీయుడిపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తనకు ఆశ్రయం కల్పించాలంటూ సదరు వ్యక్తి పెట్టుకున్న పిటిషన్‌ను శుక్రవారం కొట్టివేసింది. ఈ దేశంలో స్థిర నివాసం కల్పించాలనే హక్కు మీకెక్కడిదని ఘాటుగా ప్రశ్నించింది. జస్టిస్ దిపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. శ్రీలంకలో ఒకప్పుడు క్రియాశీలంగా ఉన్న లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్‌టీటీఈ) ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్నాయన్న ఆరోపణలపై 2015లో సదరు శ్రీలంక జాతీయుడిని భారత్ లో అరెస్టు చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం కింద 2018లో ట్రయల్ కోర్టు అతడిని దోషిగా నిర్ధారించి, పదేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, 2022లో మద్రాస్ హైకోర్టు ఈ శిక్షను ఏడేళ్లకు తగ్గించింది. శిక్షాకాలం పూర్తయ్యాక దేశం విడిచి వెళ్లాలని, అప్పటివరకు శరణా ర్థుల శిబిరంలో ఉండాలని ఆదేశించింది. దీంతో, సదరు శ్రీలంక తమిళ జాతీయుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. తాను వీసాపైనే భారత్‌కు వచ్చానని, స్వదేశంలో తనకు ప్రాణహాని ఉందని, తన భార్యాపిల్లలు ఇక్కడే స్థిరపడ్డారని తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. శిక్ష పూర్తయి దాదాపు మూడేళ్లు కావస్తున్నా తనను ఇంకా నిర్బంధంలోనే ఉంచారని, దేశం నుంచి పంపించే ప్రక్రియ కూడా ప్రారంభించలేదని వాపోయాడు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ), ఆర్టికల్ 19 (ప్రాథమిక హక్కులు - వాక్ స్వాతంత్ర్యం, సంచార స్వేచ్ఛ వంటివి) కింద తమకు హక్కులున్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాదివాదించారు. పిటిషనర్ వాదనలపై జస్టిన్ దత్తా తీవ్రంగా స్పందించారు. "భారత్ ధర్మసత్రంకాదు"అని వ్యాఖ్యాని ంచారు. పిటిషనర్‌ను చట్ట ప్రకారమే నిర్బంధంలోకి తీసుకున్నారని, కాబట్టి ఆర్టికల్ 21 ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేశారు. ఆర్టికల్ 19 హక్కులు కేవలం భారత పౌరులకు మాత్రమే వర్తిస్తాయని తేల్చిచెప్పారు. "ఇక్కడ స్థిరపడటానికి మీకేం హక్కు ఉంది?" అని కోర్టు సూటిగా ప్రశ్నించింది. తాను శరణార్థినని, శ్రీలంకలో తన ప్రాణాలకు ముప్పు ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది పదేపదే విన్నవించినప్పటికీ, ధర్మాసనం అంగీకరించలేదు. "భారతదేశం మీ కోసం ఎదురుచూడటం లేదు. మీరు కోరుకుంటే మరో దేశానికి వెళ్లవచ్చు" అని సూచిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది. చట్టప్రకారం నిర్దేశించిన ప్రక్రియ పూర్తయిన తర్వాత పిటిషనర్‌ను శ్రీలంకకు పంపించాలని అధికారులను ఆదేశించింది.

# కబ్జాదారుల పీడ వదిలించిన హైడ్రా

మొదటిపేజీ తరువాయి...

ఇక్కడ ప్లాట్లను కొనుగోలు చేసిన 79 మంది బాధితులకు న్యాయం చేసింది. గత సంవత్సరం సెప్టెంబర్‌లో 79 మంది బాధితులకు ఈ స్థలం చెందుతుందని హైకోర్టు తీర్పునిచ్చింది. అయినా కబ్జాదారులు స్థలాన్ని ఖాళీ చేయకపోవడంతో బాధితులంతా హైడ్రాకు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ప్లాట్‌లోని యజమానులను కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. సోమవారం తెల్లవారుజాము నుంచి హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. భారీ పోలీసు బందోబస్తు నడుమ హైదర్‌నగర్‌లో కూల్చివేతలు చేస్తోంది. దాదాపు 20 ఏళ్లుగా కొనసాగుతున్న వివాదానికి హైడ్రా పరిష్కారం చూపినట్లు తెలుస్తోంది. తొమ్మిదిన్నర ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 79 మంది ప్లాట్ల ఓనర్లు హైడ్రాకు మద్దతు తెలిపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా హైదర్‌నగర్‌లో ఈ స్థలాన్ని ఆక్రమించి పార్కింగ్ పెట్టి డబ్బులు వసూలు చేస్తున్న పరిస్థితి. ఓ ప్రైవేటు-వ్యక్తి ఈ ఆక్రమణలకు పాల్పడటంతో ఆ స్థలం యజమానులు హైకోర్టును ఆశ్రయించారు. దాదాపు 20 ఏళ్లుగా బాధితులు పోరాటం చేస్తున్నారు. చివరకు హైకోర్టు ఆదేశాలతో హైడ్రా రంగంలోకి దిగింది. ఈ భూమికి సంబంధించి ఎనిమిది నెలల క్రితమే తీర్పు వచ్చినప్పటికీ ప్రైవేటు వ్యక్తి ఖాళీ చేయకపోవడంతో హైడ్రా రంగ ప్రవేశం చేసి కూల్చివేతలు చేపట్టింది. హైదర్‌నగర్ నుంచి మియాపూర్ వెళ్లే మార్గంలో కూల్చివేతలు కొనసాగాయి. చుట్టూ షెడ్లను నిర్మించి అక్రమ పార్కింగ్ ఏర్పాటు- చేశారు. ఈ స్థలం అంతా కూడా హెచ్‌ఎమ్‌డీఏ లే అవుట్‌కు చెందినది. ఈ విషయాన్ని హైడ్రా నిర్ధారించింది. హైడ్రా చీఫ్ రంగనాథ్ ఇటీవల హైదర్‌నగర్‌లో ఆక్రమణలకు గురైె స్థలం వద్దకు వచ్చి పరిశీలించారు. డాక్యుమెంట్లను పరిశీలించిన తర్వాత హైడ్రా సిబ్బంది ఈరోజు నేరుగా కూల్చివేతలు చేపట్టింది. కూల్చివేతల సమయంలో ఈ స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తి హైడ్రా సిబ్బందిని అడ్డుకునేందుకు యత్నించాడు. అతడిని వెంటనే అదుపులోకి తీసుకుని కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. హైడ్రాకు సంబంధించిన వందలాది మంది సిబ్బందితో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. జేసీబీల సహాయంతో పెద్ద ఎత్తున కూల్చివేతలు చేబడుతోంది.

## ఇంజనీరింగ్ ఫీజలు పెంచొద్దు

హైదరాబాద్:ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులను పెంచొద్దని తెలంగాణ ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్ట రెడ్డి కి ఏబీవీపీ బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా హైదరాబాద్ సిటీ సెక్రటరీ పృథ్వీ తేజ రాష్ట్రంలో మూడేళ్లకు ఒకసారి పెరిగే ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులను ఇష్టారీతిన పెంచడానికి ప్రతిపాదనలు పంపిన ౦ంఈఖీఅ నిర్ణయాన్ని ఎబివిపి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది . కళాశాలలు తప్పుడు అడిట్ లెక్కలు చూపిస్తూ ఫీజులు పెంచుకొని పేద విద్యార్థుల దగ్గర లక్షలకు లక్షలు డబ్బులు వసూలు చేయడానికి సిద్ధం అవుతున్నాయి. ౦ంఈఖీఅ పంపిన ప్రతిపాదనలను విద్యాశాఖ ఉన్నత అధికారులు తిరస్కరిస్తూ చివాట్లు పెట్టారు. దీనితో మనం అర్థం చేసుకోవచ్చు ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజుల పెంపును ఆశాస్త్రీయబద్ధంగా పెంచడానికి అనుమతి అడుగుతున్నాయి. డిమాండ్ లో ఉన్న కోర్సులకు లక్షల రూపాయలు డొనేషన్ల పేరుతో వసూలు చేస్తూ ఉన్నాయి అయినప్పటికీ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాల యజమాన్యాల దాహం తీరకుండా ప్రభుత్వానికి ఫీజులు పెంపు చేయమని తప్పుడు లెక్కలు సమర్పించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.

# భూభారతి అవగాహన కార్యక్రమాలను పకడ్బంధీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి19:** ప్రభుత్వం చేపట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం-2025లో భాగంగా ఈ నెల 20న జిల్లాలోని పైలెట్ మండలం భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రేడ్డి వస్తున్నందున కార్యక్రమ ఏర్పాట్లను పకడ్బంధీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లోగల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన ఉదయం 9.50 గంవ లకు జిల్లాకు చేరుకొని 10 గంవ లకు భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం-2025 అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పాల్గొంటారని తెలిపారు. బందోబస్తు, రూట్ ప్లానింగ్, భద్రత సంబంధిత అంశాలు, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించాలని, వాహనాల ఏర్పాటు, హెలిపాడ్ పర్యవేక్షణ, త్రాగునీరు, వేదిక ఏర్పాట్లు ప్రోటోకాల్, అంబులెన్స్, వైద్య సేవలు, మెడికల్ కిట్స్



ఏర్పాటు చేయాలని, సౌండ్ సిస్టం పర్యవేక్షణ, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుధ్య నిర్వహణ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సదుపాయాలు కల్పించాలని, ఎలాంటి అవాంఛనీయఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి బందోబస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేసే దిశగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యను పరిష్కరించండి

## సబ్ స్టేషన్ ముట్టడించిన గంగపుత్ర కాలనీ వాసులు

**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి.19:** గత కొంత కాలంగా విద్యుత్ సరఫరా తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని మండల కేంద్రంలోని జమునగర్ కాలనీ వాసులు సోమవారం సబ్ స్టేషన్‌ను ముట్టడించారు. గత కొన్ని నెలలుగా విద్యుత్ సరఫరా సక్రమంగా కావడం లేదని, సంభందిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినవట్టించుకోవడని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఎప్పుడు పడితే అప్పుడు కరెంటు పోవడం తో తీవ్ర పసుతున్నట్లు తెలిపారు. వేళ పాల లేకుండ విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని దీంతో రాత్రిళ్ళుచిన్న పిల్లలు ఉక్కపోతకు నిద్ర పోవడం లేదని తెలిపారు. అందుబాటులో సిబ్బంది ఉండకపోవడంతో విద్యుత్ సరఫరా లో అంతరాయం కలిగినప్పుడు సమస్య పరిగ పరిష్కారానికి గంటల తరబడిగా వేచి ఉండాల్సివస్తుంది అన్నారు. గత కొంతకాలంగా విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు ఏర్పడుతున్నప్పటికీ పట్టించుకునే



వారు లేరని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ కాలనీకి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. సబ్ స్టేషన్ కి చేరుకున్న వారిలో సుధాకర్, మెంగు, ఇలియాజ్, రియాజ్, ఫజిల్, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో ఎద్దు మృతి

**జననినాదం జైనూర్,మే19:** మండలంలోని మానిగూడ పంచాయతీలో గల కొలాంగూడ గ్రామానికి చెందిన ఆత్రం మారుతి అనే కొలం ఆదివాసి రైతు ఎద్దు ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షం వల్ల పిడుగు పడటంతో ఎద్దు మృతి చెందినట్లు బాధిత రైతు ఆత్రం మారుతి తెలిపారు. అడవి ప్రాంతంలో ఎద్దు మేతకు వెళ్ళగా భారీ వర్షం కురవడంతో సాయంత్రం వరకు ఎద్దు ఇంటికి రాకపోవడంతో సోమవారం ఉదయం గాలించగా చేన్లో ఎద్దు పిడుగుపాటుకు గురై మృతి చెంది కనబడ్డదని ఆయన తెలిపారు ఎద్దు మృతితో 60 వేల విలువచేసే ఎద్దును కోల్పోయానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముందే పంటలు పండగ ఇబ్బందులు పడుతున్నామని ఎద్దు లేకపోవడంతో వచ్చే ఖరీఫ్ సాగు ఇబ్బందిగా ఉందని అధికారులు నష్టపరిహారం



మంజూరయ్యేలా చూడాలని ఆయన కోరారు.

# జిల్లాలో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ యజ్ఞంలా కొనసాగుతోంది

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి19:** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ ఒక యజ్ఞంలా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 3 లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా దిగుబడి రావలసి ఉండగా జిల్లాలో ఏర్పాటు చేసిన 345 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 1 లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు చేరిందని, 36 కొనుగోలు కేంద్రాలు సేకరణ లక్ష్యం పూర్తి చేసి మూసి వేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 7 వేల మంది రైతుల ఖాతాలలో 108 కోట్లరూపాయలు జమ చేయడం జరిగిందని, ధాన్యం సేకరణలో జిల్లాలోని 20 మిల్లులు, కరీంనగర్లోని 64 మిల్లులే కాకుండా పెద్దపల్లి జిల్లాలోని మిల్లులకు 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించబడి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 1.5 సెంటీమీటర్ల వర్షం పడిందని, ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని తెలిపారు. జిల్లాలోని 345 కొనుగోలు కేంద్రాలలో ఒక కేంద్రానికి 15-20 మంది చొప్పున 5175-6900 మంది హమాలీలు, 1725 మంది సిబ్బంది, 18 మంది తహశిల్దార్లు, 18 మంది మండల ప్రత్యేక అధికారులు, 18 మంది వ్యవసాయ అధికారులు, 85 మంది విస్తరణ అధికారులు, పౌరసరఫరాల అధకారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి, సహకార శాఖల అధికారులు, జిల్లా అదనపు కలెక్టర్, కలెక్టర్ లతో కలిపి మొత్తం 7 వేల మందికి పైచిలుకు అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియను యజ్ఞం లాగా కొనసాగిస్తున్నారు. త్వరలోనే సేకరణ ప్రక్రియ ముగిసే దశలో ఉందని తెలిపారు. రైతుల సౌకర్యార్థం జిల్లాలో ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు చేసి 6303928683 నంబర్ను అందుబాటులో ఉంచి 24+7 సేవలు అందించడం జరుగుతుందని, గోనె సంచులు 62.50 లక్షలు అవసరం కాగా 52.09 లక్షలు కలిగి ఉండి



45.43 లక్షల సంచులు కొనుగోలు కేంద్రాలకు అందించగా 6.63 లక్షల సంచులు గోదాములో ఉన్నాయని, ప్రతి రోజు 1 లక్షా 50 వేల సంచులు రాష్ట్రం నుండి వస్తున్నాయని తెలిపారు. గతంలో లేని విధంగా 3 సెకార్లను 4 సెక్టార్లుగా పెంచి 400 పైచిలుకు లారీలు అందుబాటులో తీసుకువచ్చామని, జిల్లాలో సింగరేణి సంస్థ ఉండటం వలన లారీల కొరత లేదని, లారీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో 20-30 చొప్పున మొత్తం 2 వేల 677 టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని, 1 వేయి 797 అదనంగా ఉన్నాయని, 164 ఆటోమేటిక్ ధాన్యం శుభ్రపరిచే యంత్రాలు ఉన్నాయని తెలిపారు. గతంలో పోల్చితే మరింత మెరుగ్గా, వేగంగా రైతులు సేవలు అందుతున్నాయని, ఎలాంటి సమస్యలు తలెత్తినా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్, జిల్లా అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ అందుబాటులో ఉంటారని, కాల్ సెంటర్లో సంప్రదించవచ్చని, అన్ని వేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు.

# నకిలీ, నిషేధిత విత్తనాల విక్రయాలు, వినియోగాన్ని అరికట్టాలి

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి19:** జిల్లాలో నకిలీ, నిషేధిత విత్తనాల రవాణా, విక్రయం, వినియోగాన్ని అరికట్టే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన లతో కలిసి మండల తహశిల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, పోలీసు శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో బి.టి. పత్తి విత్తనాలతో పాటు బోల్ గార్డ్-1, 2 రకాలను చట్టబద్ధంగా ఉపయోగించడం జరుగుతుందని, బోల్గార్డ్-3 రకాన్ని నిషేధించడం జరిగిందని, వీటిని ఉపయోగించడం చట్ట రీత్యా నేరమని తెలిపారు. ఈ విత్తనంలో మానవులకు ఆరోగ్య సమస్యలు (క్యాన్సర్) ఉత్పన్నం కావడంతే కాకుండా ప్రకఅతి కాలుష్యం జరుగుతుందని, వృక్షజాలంపై ప్రభావం పడి భూసారం క్షీణించి దుష్ప్రభావాలు కలుగుతాయని తెలిపారు. విత్తన చట్టం / పర్యావరణ చట్టం 1955 సెక్షన్ 3 ప్రకారం ఈ రకమైన విత్తనాలను నిషేధించడం జరిగిందని, రైతులు నకిలీ, పర్యావరణానికి మానవాళికి హాని కలిగించే విత్తనాలు, ఎరువులను వినియోగించకుండా మండల స్థాయి వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో సాగుకు అవసరమైన పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి షాపులో స్టాక్ నిల్వలు, ధరలతో కూడిన పట్టిక ప్రదర్శించాలని తెలిపారు. అదే విధంగా నకిలీ విత్తనాల విక్రయాలు నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విక్రయదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు, నకిలీ విత్తనాలు, ఎరువులు షాపులకు సరఫరా చేసే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రైతులు సాగు చేస్తున్న విస్తీర్ణానికి అనుగుణంగా విత్తనాలు, ఎరువుల పంపిణీ జరిగేలా చూడాలని తెలిపారు. విత్తనాలు, క్రిమి సంహారక మందులు విక్రయించినప్పుడు కొనుగోలు చేసిన వారి వివరాలు రిజిష్టర్లో నమోదు చేయాలని, కొనుగోలు చేసిన వారికి రశీదు జారీ చేయాలని, షాపులలో ఉన్న నిల్వల వివరాలు ఎప్పటికప్పుడు ప్రదర్శించాలని తెలిపారు. నకిలీ, నిషేధిత విత్తనాలు, పి.డి.ఎస్. రైస్, నిషేధిత క్రిమిసంహారక మందులు తరలించే వాహనాలను



సీజ్ చేయడంతో పాటు వాహన యజమాని, డ్రైవర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టడం జరుగుతుందని, రైతులకు అవగాహన కల్పించే విధంగా ర్యాలీలు, ప్రదర్శనల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కమీషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ నకిలీ విత్తనాల విక్రయం, వినియోగాన్ని నియంత్రించేందుకు టాస్కోర్స్ బఅందాలు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, నకిలీ, నిషేధిత విత్తనాల నిల్వ, పంపిణీ కేంద్రాలను గుర్తించి స్వాధీన పర్చుకోవాలని, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. విత్తనాల రవాణా, ఉత్పత్తిని నియంత్రించడంలో పోలీసు శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని,అంతర్రాష్ట్ర, అంతర్జిల్లా చెకోపోస్టుల వద్ద స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ అనుసరించాలని తెలిపారు. ఉత్పత్తి, రవాణాను నియంత్రించగలిగితే నకిలీ విత్తనాలు అందుబాటులో ఉండవని, నకిలీ విత్తన వ్యాపారులు వాటిని కొనుగోలు చేసేలా రైతులను మభ్యపెట్టకుండా చర్యలు తీసుకోవాలని, నకిలీ విత్తన విక్రయదారుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలని,విత్తన రవాణా ప్రక్రియను తెలుసుకోవాలని తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాలను పూర్తిగా నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి

## ఏడిఏ వెంకటే

**జననినాదం,జైనూర్,మే19:** మండలంలోని ప్రతి రైతు ఫార్మర్ రిజిస్టర్ చేసుకోవాలని జైనూర్ ఏ,డి,ఏ వెంకటే అన్నారు. సోమవారం మండలంలోని దుబ్బగూడ లో రైతులతో సమావేశం నిర్వహించి ఫార్మర్ రిజిస్టరీ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ రైతులు ఈ నమోదు చేసుకోవడం వల్లపీఎం కిసాన్, ఇన్‌పుట్ సబ్సిడీ, సాగు సలహాలు వంటి పథకాలకు అర్హత పొందటానికి వీలుంటుందని,అలాగే రైతుగా గుర్తింపు పొందటానికి ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. రైతులు అందరూ ఆధార్,పట్టా పాస్‌బుక్ ఓటిపి కోసం ఆధార్ కార్డు లింక్ అయిన మొబైల్ ఫోన్ ను వెంట తీసుకొని వెళ్లాలని ఆయన కోరారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ లో ఈ నమోదు చేయడం వల్ల లాభాలు



ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏ,ఈ,ఓ లు మేస్రం రాము, టి,వినోద రైతులు పాల్గొన్నారు.

# అంగవైకల్యాన్ని జయించిన ఓ విద్యార్థి

## కాళ్లతో పరీక్ష రాసిన డిగ్రీ విద్యార్థి శంకర్

**జననినాదం,బెల్లంపల్లి19:** పుట్టుకతోనే రెండు చేతులు లేవు. అయినా ఆ విద్యార్థి ఏనాడు కుంగిపోలేదు. ఆత్మస్థైర్యాన్ని అంతకంటే కోల్పోలేదు. బాల్య విద్య నుంచే పట్టుదలతో అంచేలంచలుగా చదువుతూ డిగ్రీ ఫైనల్ ఇయర్ కు చేరుకున్నాడు. రెండు చేతులు లేకున్నా బెల్లంపల్లి డిగ్రీ కళాశాలలో సోమవారం ఫైనల్ ఇయర్ ఎగ్జామ్ రాశాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మంచిర్యాల జిల్లా నేన్నెల మండలం కృష్ణపల్లి గ్రామానికి చెందిన ఎల్లూర్ శంకర్ బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ అభ్యసిస్తున్నాడు. అంగవైకల్య విద్యార్థి శంకర్ తోటి విద్యార్థులతో కలిసి ఫైనల్ ఇయర్ పరీక్షకు హాజరయ్యాడు. రెండు చేతులు లేవనీనిబ్బరాన్ని కోల్పోలేదు. అందరిలాగే సాదాసీదాగా కాళ్లతో పరీక్ష రాశాడు. కృషి పట్టుదల లక్ష్య సిద్ధి ఉంటే సరి పరీక్ష ఎలాగైనా రాయచ్చని చేతులు లేని ఆవిద్యార్థి శంకర్ కాళ్లతో పరీక్ష రాసి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచాడనడంలో సందేహం లేదు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని అన్నాడో కవి.



కృషి పట్టుదలతో అంగవైకల్యాన్ని జయించిన విద్యార్థి శంకర్ పరీక్ష రాసి చర్చనీయాంశంగా మారాడు. ఆద్యంతం ఆశ్చర్యానికి గురిచేశాడు. ఆదర్శంగా నిలిచాడు.

# మహాగాం గ్రామంలో ఆహేరీలు నిషేధం

**జననినాదం,సిర్పూర్(యు)19:** సిర్పూర్(యు) మండలంలోని మహాగాం ( మహారాజ్ గూడా )లో ఆహేరి ( కట్న కానుకలు ) నిషేధహించిన్నట్లు గ్రామ పటేల్ మేస్రం శ్యాంరావ్ పేర్కొన్నారు. మహాగాం గ్రామానికి చెందిన మడవి యాదోరావు, చంద్రభాగ దంపతుల ప్రథమ కుమార్తె భానుప్రియ వివాహానికి గ్రామానికి చెందిన యాభై కుటుంబాలు ఇంటికీ 500 వందల రూపాయలు జమచేసి మొత్తం 25000 వేల రూపాయలు గ్రామస్తులు అందరు కలిసి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆసరాగా నిలవాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటేల్ మేస్రం శ్యాంరావ్, దేవరీ మెస్రం దత్తు, సర్మేడి ఆత్రం ఆనంద్ రావు, సురోజీ మహారాజ్ సంస్థనాదిపతి మెస్రం కైలాష్, మహిళలు, యూత్ సభ్యులు, గ్రామ. గ్రామస్తులు పాల్గొన్నారు.



# కరెంటు కోత..ఉక్కపోత




**నార్కట్‌పల్లి పట్టణంలో వేళాపాలాలేని విద్యుత్ కోతలు**
**మరమ్మతుల పేరుతో గంటల కొద్దీ విద్యుత్ సరఫరా నిలిపివేత**
**మండు వేసవిలో ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

నార్కట్‌పల్లి, : ప్రస్తుతం పగటి ఉష్ణోగ్రత 40 డిగ్రీలు దాటుతున్నది. దాంతో పాటు గాలిలో తేమశాతం తగ్గడంతో ఉక్కపోత మొదలైంది. దానికి తోడు పగటి పూటే గంటల కొద్దీ విద్యుత్ సరఫరా నిలిపి వేస్తుండడంతో నార్కట్‌పల్లి పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నార్కట్‌పల్లి మండల కేంద్రంలో అనధికార విద్యుత్ కోతలు అధికమవడంతో ప్రజలు అల్లాడుతున్నారు. రోజుకు ఐదు నుంచి పది సార్లు కరెంటు పోతుండడంతో ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఎండ వేడి అమాంతం పెరగడంతో ప్రజలు ఫ్యాన్లు, కూలర్ల ద్వారా ఉపశమనం పొందుతున్నారు. దానికి తోడు వేసవి సెలవులు కావడంతో పిల్లలు, ఎంప్లాయిస్ కూడా ఇండ్లల్లోనే ఉంటున్నారు. అయితే విద్యుత్ సిబ్బంది మరమ్మతుల పేరుతో ఉదయం వేళల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తుండడంతో పట్టణ ప్రజలు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లల ఇబ్బందులు చెప్పలేనివిగా ఉన్నాయి. అయితే విద్యుత్ అధికారులు ఎలాంటి సమా చారం ఇవ్వకుండావిద్యుత్ సరఫరా నిలిపివేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం మరమ్మతుల పేరుతో కరెంటు కోత విధించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో మండు వేసవిలోనూ నిరంతరం విద్యుత్ అందించారని, ప్రస్తుతం వేళాపాలా లేకుండా కోతలు విధిస్తున్నారని స్థానికులు మండి పడుతున్నారు.గాలొస్తే కరెంట్ కట్: ప్రస్తుతం అకాల వర్షాలు కురుస్తున్న సమయంలోనూ విద్యుత్ సరఫరాకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొద్దిపాటి గాలివీచినా సరే విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా సరే విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. కొన్నిసార్లు రాత్రంతా విద్యుత్ సరఫరా లేక చీకట్లోనే గడపాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ముందస్తు ప్రణాళికలు లేకపోవడం, వేసవిలో లోడ్‌కు తగిన విధంగా ఏర్పాట్లు చేయక పోవడంతోనే ఈ పరిస్థితి తలెత్తుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కనీసం వేసవిలోనైనా కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని పట్టణ ప్రజలు వేడుకుంటున్నారు.

# హైదరాబాద్ పేలుళ్లకు విజయనగరం లింక్

హైదరాబాద్, మే 19, : హైదరాబాద్ నగరంలో పేలుళ్లకు కుట్ర జరిగింది. ఈ విషయం తెలిసి.. తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ టీమ్ అలర్ట్ అయ్యింది. కుట్ర చేసిన వారిని కట్టడిచేసి పట్టుకుంది. నిందితులు విజయనగరానికి చెందిన వారిగా గుర్తించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారతెలంగాణ పోలీసుల స్పెషల్ ఆపరేషన్ సక్సెస్ అయ్యింది. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో పేలుళ్లకు కుట్ర పన్నిన వారికి.. బిగ్ ట్విస్ట్ ఇచ్చారు మన పోలీసులు. పక్కా ప్లానింగ్‌తో బ్లాస్ట్ చేద్దామనుకున్న విజయనగరానికి చెందిన సిరాజ్, సమీర్ అనే ఇద్దరు నిందితుల్ని.. స్పెషల్ ఆపరేషన్ నిర్వహిం చి అదుపులోకి తీసుకున్నారు.తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు ఈ ఆపరేషన్ నిర్వహించారు. సిరాజ్–సమీర్ కలసి హైదరాబాద్‌లో బ్లాస్ట్‌లకు ప్లాన్ చేసినట్లు పోలీసులు తేల్చారు. విజయనగరంలో పేలుడు పదార్థాలు కొనుగోలు చేసి.. హైదరాబాద్ లో డమ్మీ బ్లాస్ట్‌కు ప్లాన్ చేశారని బయటపడింది. సౌదీ అరేబియా నుంచి ఐసిస్ మాడ్యూల్ సమీర్–సిరాజ్‌కు ఆదేశాలు ఇచ్చింది. బ్లాస్ట్‌లకు ప్లాన్ చేసిన ఇద్దరు నిందితుల్ని అదుపులోకి తీసుకొని ముప్పును తప్పించారు.ఇప్పుడే కాదు.. గతంలోనూ హైదరాబాద్ నగరంలో పేలుళ్లకు కుట్రలు జరిగాయి. ఇటీవల ఆపరేషన్ సింధూర్ జరిగిన నేపథ్యంలోనూ.. బాంబు బెదిరింపు కాల్స్ వచ్చాయి. రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు బెదిరింపు కాల్స్ రాగా.. పోలీసులు అలర్ట్ అయ్యి.. తనిఖీలు నిర్వహించారు. కానీ.. ఏం లభ్యం కాలేదు. ఆ తర్వాత ఓ స్కూలుకు బెదిరింపు కాల్ వచ్చింది.పహల్గామ్‌లో పర్యాటకులను టెర్రరిస్టులు చంపిన తర్వాత.. దేశ వ్యాప్తంగా అలర్ట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో.. హైదరాబాద్ నగరంలో నిఘా పెంచారు. ముఖ్యంగా రద్దీగా ఉండే ప్రదేశాల్లో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేశారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కోఠీ షాపింగ్ జోన్, మెట్రో స్టేషన్లలో భద్రతను కట్టుదిట్టం చేశారు.భాగ్యనగరంలో ఉగ్రదాడులు జరగొచ్చని కేంద్రం హెచ్చరించింది. దీంతో తెలంగాణలోని అన్ని పోలీస్ విభాగాలు అలర్ట్ అయ్యాయి. ఈ క్రమంలోనే బాంబ్ బ్లాస్ట్‌కు ప్లాన్ చేస్తున్నారని సమాచారం కౌంటర్ ఇంటెలిజెన్స్ టీమ్‌కు సమాచారం అందింది. దీనిపై సీక్రెట్ ఆపరేషన్ చేపట్టారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి.. నిందితులను పట్టుకున్నారు. నిందితుల్లో ఒకరి తండ్రి పోలీస్ అధికారిగా తెలుస్తోంది

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే




నర్సంపేట మే 19:నర్సంపేట పట్టణం1వ డివిజన్ కి చెందిన లక్కర్స్ రవేష్ ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అతనినిపరమార్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.రెస్టారెంటును ప్రారంభించిన ఎమ్మెల్యే.నర్సంపేట పట్టణంలోని ద్వారక్కపేట రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ రెస్టారెంట్ ను ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# అటకెక్కిన ఆక్వాహబ్!



రాజన్న సిరిసిల్ల, : కార్మిక క్షేత్రంగా విలసిల్లుతూ.. అనేక పరిశ్రమలకు నిలయమైన సిరిసిల్లలో అతిపెద్ద మత్స్యపరిశ్రమ ఏర్పాటు కలగానే మిగిలింది. వేలాది మంది యువతకు ఉపాధి, పరిశోధనలకు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన ఆక్వాహబ్, మత్స్య యూనివర్సిటీలపై ప్రస్తుతం తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తున్నది. చీర్లవంచలో 365 ఎకరాల స్థలాన్ని కేటాయించి శంకుస్థాపనకు కసరత్తు పూర్తి చేసినా.. 2వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పలు కంపెనీలు సైతం ముందుకు వచ్చినా.. ప్రభుత్వం మారడంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. ప్రస్తుతం కాంగ్రెస్ సర్కారు అలసత్వంతో ఈ ప్రాజెక్టులు అటకెక్కినట్టు తెలుస్తున్నది. పాలకులు, అధికారులు ఏమాత్రం దృష్టి పెట్టకపోవడంతో జిల్లావాసులకు నిరాశే ఎదురవుతున్నది. ఇప్పటికైనా స్పందించి ఏర్పాటుకు చొరవ తీసుకోవాలనే డిమాండ్ వినిపిస్తున్నది.వస్త్ర పరిశ్రమలో తెలంగాణకే తలమానికమైన సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పరిశ్రమల ఏర్పాటుకు నాడు కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపింది. టెక్స్‌టైల్స్, అప్పారెల్ పార్కులను అభివృద్ధిలోకి తెచ్చింది. పొగచూరుతున్న బీడీ కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి, మెరుగైన కూలీ కల్పించాలన్న ఉద్దేశంతో అప్పారెల్ పార్కులో రెండు అంతర్జాతీయ గార్మెంట్ పరిశ్రమలను ఇక్కడకు తీసుకువచ్చింది. ఆ కంపెనీల ఏర్పాటుతో ప్రస్తుతం రెండు వేల మంది మహిళలతో పాటు కొంత మంది పురుషులకు ఉపాధి లభించింది. అంతేకాదు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన నీలి విప్లవంతో మత్స్య కార్మికులకు చేతినిండా పని దొరికింది. రాజరాజేశ్వర, అన్నపూర్ణ, ఎగువ మానేరు ప్రాజెక్టులతో పాటు 440 చెరువుల్లో ఉచితంగా చేప పిల్లల పంపిణీతో మత్స్య సంపద దండిగా పెరిగింది. 106 మత్స్య పారిశ్రామిక సంఘాల్లోని 7636 కుటుంబాలకు ఉపాధి దొరికింది. ఈ క్రమంలోనే మధ్యమానేరులో సర్వస్వం కోల్పోయిన కుటుంబాలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం వివిధ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేసింది. నర్సింగ్, మెడికల్, వ్యవసాయ పాలిటెక్నిక్, ఐటీఐ, అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూల్, వ్యవసాయ యూనివర్సిటీ ఏర్పాటు చేసి ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేసింది. దీంతోపాటు పారిశ్రామిక వాడగా తీర్చిదిద్దాలని, పది వేల మందికి ఉపాధి కల్పించాలని సంకల్పించింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆక్వాహబ్, మత్స్య యూనివర్సిటీలు అటకెక్కాయి. 2వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన కంపెనీలకు సహకారం లేకపోవడంతో వెనకడుగు వేశాయి.మత్స్య యూనివర్సిటీ, ఆక్వాహబ్‌పై నిర్లక్ష్యం?: సిరిసిల్లను పారిశ్రామిక వాడగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అప్పటి మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ మత్స్య యూనివర్సిటీతోపాటు మధ్యమానేరు నిర్వాసిత కుటుంబాలకు ఉపాధి కోసం ఆక్వాహబ్ ఏర్పాటుకు సంకల్పించారు. పదివేల మంది వరకు ఉపాధి పొందేలా ప్రతిపాదనలు చేశారు. తంగళ్లపల్లి మండలం చీర్లవంచలో 365 ఎకరాల భూమిని కేటాయించారు. ఈ క్రమంలో 2 వేల కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు అమెరికాకు చెందిన ఫిషిన్ ఇండియా, ఫ్రెష్‌హోం, ఆనందాగ్రూప్, సీపీ ఆక్వా సంస్థలు ముందుకువచ్చి, ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి. ఫిషిన్ ఇండియా కంపెనీ శ్రీరాజరాజేశ్వర జలాశయంలో కేజీ కల్చర్‌ను ట్రయల్ రన్ నిర్వహించింది. ఈ సంస్థకు 125 ఎకరాల స్థలం కేటాయించగా, ఈ ప్రాజెక్టులకు అప్పటి ప్రభుత్వం సీఎం కేసీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయాలని నిర్ణయించింది. అప్పుడే ఎన్నికలు రావడంతో వాయిదా పడింది. తర్వాత అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో యూనివర్సిటీ ఏర్పాటుకు గ్రహణం పట్టింది. సర్కారు దీనిపై ఏమాత్రం దృష్టిసారించడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేసీఆర్ ప్రభుత్వమే గనుక ఉంటే యూనివర్సిటీకి శంకుస్థాపన జరిగి, భవన నిర్మాణాలు పూర్తి దశకు వచ్చేవని, ఆక్వాహబ్ ప్రారంభమై వందలాది మంది నిరుద్యోగులకు ఉపాధి లభించేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గత సర్కారుతో వివిధ కంపెనీలు ఒప్పందాలు చేసుకున్నప్పటికీ, ఈ ప్రభుత్వం చొరవ చూపకపోవడంతో ముందుకు రావడం లేదన్న చర్చ జరుగుతున్నది. ప్రభుత్వం స్పందించి మత్స్య యూనివర్సిటీ, ఆక్వాహబ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇక సిటీలో ట్రాఫిక్ కష్టాలు నిల్



హైదరాబాద్, మే 19: హైదరాబాద్ నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు హెచ్‌ఎండీఏ భారీ ప్రణాళికలు రచిస్తోంది. 20 వేల కోట్ల రూపాయల నిధులను సమీకరించేందుకు బాండ్లు, రుణాల మార్గాన్ని ఎంచుకుంది. కొత్త రహదారులు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంతో నగర రూపురేఖలు మారనున్నాయి. రాబడి మార్గాలను అన్వేషిస్తూ, గత అమ్మకాల అనుభవంతో మరిన్ని నిధులు సేకరించేందుకు హెచ్‌ఎండీఏ సిద్ధమవుతోంది. ఈ ప్రయత్నాలు నగర భవిష్యత్తును ఎలా మారుస్తాయో చూడాలి. హైదరాబాద్ నగర అభివృద్ధికి నిధుల వేట ప్రారంభించిన హెచ్‌ఎండీఏ రూ.20,000 కోట్లను బాండ్లు, రుణాల రూపంలో సేకరించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ నిధులను ప్రధానంగా ఎలివేటెడ్ కారిడార్లు, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్ల నిర్మాణానికి వినియోగించనుంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నుంచి ఆర్ఆర్ఆర్ వరకు కొత్త రహదారుల ప్రాజెక్టులు ఇప్పటికే ప్రణాళికలో ఉన్నాయి. ఈ లక్ష్య సాధన కోసం 'ట్రస్టు కాపిటల్' అనే మర్చంట్ బ్యాంకును సలహాదారుగా నియమించారు. హెచ్‌ఎండీఏ ప్రధాన ఆదాయ మూలాలుగా ప్లానింగ్ విభాగం నుంచి వచ్చే రెవెన్యూ, లేఅవుట్ల అమ్మకాలు, టోల్ చార్జీలు ఉన్నాయి. ప్లానింగ్ విభాగం నుంచి సుమారు రూ.1,500 కోట్లు వస్తుండగా.. ఇది త్వరలో రూ.2,000 కోట్లను అధిగమించే అవకాశముంది. ప్రత్యేక ఎస్క్రో ఖాతాలో రూ.500 కోట్లు చూపించగలిగితే.. అదనంగా రూ.5,000 కోట్ల రుణం తీసుకునే అవకాశం ఉంది.అంతేకాదు.. గతంలో కోకాపేట, బుద్వేల్, మోకిల్లా తదితర ప్రాంతాల్లో జరిగిన లేఅవుట్ల అమ్మకాల ద్వారా రూ.13,000 కోట్లకు పైగా ఆదాయం వచ్చిన అనుభవంతో, ఇప్పుడు మరోసారి ఆ స్థాయిలో రికార్డు ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఓఆర్ఆర్ టోల్ వసూళ్లతో పాటు సికింద్రాబాద్–శామీర్‌పేట ఎలివేటెడ్ కారిడార్, ఫ్యూచర్ సిటీ–ఆమన్‌గల్ రోడ్డుపై టోల్ వసూలు చేయాలని ప్రణాళిక వేస్తోంది. ఈ ఆదాయాల ఆధారంగా భవిష్యత్ బాండ్లు విడుదల చేయాలని హెచ్‌ఎండీఏ భావిస్తోంది.ఓఆర్ఆర్ చుట్టూ ఎంఎంటీఎస్ ట్రైన్లుతెలంగాణలో రహదారుల విస్తరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయి. కొత్త రహదారుల ప్రతిపాదనలు సిద్ధం చేయడంతో పాటు, ప్రస్తుతం ఉన్న రహదారులను కూడా విస్తరిస్తున్నారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) ప్రాజెక్టు తెలంగాణకు ఒక గేమ్–ఛేంజర్‌గా భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఔటర్ రింగ్ రోడ్డుకు సుమారు 40 కి.మీ దూరంలో ఈ రీజినల్ రింగ్ రోడ్డును ఉత్తర, దక్షిణ భాగాలుగా నిర్మిస్తున్నారు. మొత్తం 5 ప్యాకేజీలలో దాదాపు 7 వేల కోట్ల రూపాయల వ్యయంతో ఉత్తర భాగాన్ని పూర్తి చేయనున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుంది.

# ఎన్ ఆర్ ఐలకు అమెరికా షాక్


హైదరాబాద్, : ఔఖీఎలకు అమెరికా మరో బిగ్ షాక్ ఇవ్వబోతుంది. అమెరికా పార్లమెంటులో కొత్త బిల్లు ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమ వుతోంది డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం. రిపబ్లిక్ పార్టీ కొత్తగా ఒక పన్ను చట్టాన్ని తీసుకురావాలని చూస్తోంది. ఇదే జరిగితే అమెరికాలోని లక్షలాది మంది భారతీయులకు పెద్ద ఎదురుదెబ్బ. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ది వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్' పేరుతో కొత్త పన్ను చట్టాన్ని తీసుకురావాలని భావిస్తున్నారు. అమెరికాలో ఉన్న విదేశీయులు, ముఖ్యంగా భారతీయులు పంపే నగదు బదిలీలపై 5 శాతం పన్ను విధించాలని ఆయన సూచించారు. ఈ కొత్త రెమిటెన్స్ పన్ను ప్రతిపాదన ప్రస్తుతం అమెరికా ప్రతినిధుల సభలో బిల్లుగా ప్రవేశపెడతారు. ఇది అమల్లోకి వస్తే, అమెరికాలో పనిచేస్తున్న ఊ–1బీ వీసాదారులు, గ్రీన్ కార్డు కలిగినవారు, తాము పంపే డబ్బుపై 5 శాతం అదనపు భారం మోపాల్సి వస్తుంది.రియల్ ఎస్టేట్, విద్య, వైద్య ఖర్చుల కోసం తమ దేశానికి డబ్బు పంపే డబ్బులపై భారీగా భారం పడనుంది. అమెరికాలో ఉన్న భారతీయులు.. స్వదేశంలో ఉన్న తమ వారికి 11వందల 60 డాలర్లు అనగా దాదాపు రూ.లక్ష పంపిస్తే, అందులో ఐదు శాతం.. రూ.5వేలను పన్నుగా చెల్లించాలి. హెచ్–1బీ, ఎఫ్–1 లేదా జే–1 వీసాదారులు, గ్రీన్ కార్డుదారులు, తగిన గుర్తింపు పత్రాలు లేనివారు నగదు బదిలీలు చేసినప్పుడు ఈ పన్ను చెల్లించాల్సిందే..! అమెరికా పార్లమెంటులో సమర్పించబోయే ఈ కొత్త బిల్లు 389 పేజీల పొడవు ఉంది. పేజీ నంబర్ 327లో ఒక లైన్ రాసి ఉంది. అమెరికా పౌరుడు కాకపోతే, ఊూ వెలుపలకు పంపిన డబ్బుపై 5 శాతం పన్ను విధించడం జరుగుతుంది.ప్రపంచ బ్యాంకు తాజా నివేదిక ప్రకారం, రెమిటెన్స్ రూపంలో అత్యధికంగా ఆదాయం పొందే దేశంగా భారత్ 2008 నుంచి మొదటిస్థానంలో కొనసాగుతోంది. ప్రస్తుత ఏడాది ప్రపంచ మొత్తం రెమిటెన్స్‌లలో 14 శాతం భారత్‌కు వచ్చిందని అంచనా. అమెరికా ప్రభుత్వ నిర్ణయం, లక్షలాది మంది భారతీయ ప్రవాసులకు ఆర్థికంగా కొత్త భారంగా మారే అవకాశముంది.ఇది ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. అమెరికాలో దాదాపు 45 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది ఊ–1ః లేదా ఒ–1 వీసాపై, గ్రీన్ కార్డ్ హోల్డర్లు ఉన్నారు. ఈ వ్యక్తులు ప్రతి నెలా ఇంటికి డబ్బు పంపుతారు. కొన్నిసార్లు వారి తల్లిదండ్రుల మందుల కోసం, కొన్నిసార్లు వారి సోదరి, సోదరుల చదువు కోసం, కొన్నిసార్లు ఎవరికైనా వివాహానికి సహాయం చేయడానికి.. ఇలా పంపించే వాట న్నింటిపై ట్రంప్ ప్రభుత్వం పన్ను విధించబోతోంది.2023–24 సంవత్సరంలో, భారతదేశం అమెరికా నుండి 32 బిలియన్ డాలర్ల రెమిటెన్స్‌ను అందుకుంది. దీనిపై మనం 5% పన్ను విధిస్తే, భారతీయులు ఏటా దాదాపు 1.6 బిలియన్ డాలర్ల అదనపు భారాన్ని మోయవలసి ఉంటుంది. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, మీరు రూ. 5,000 లేదా రూ. 5 లక్షలు పంపినా, ప్రతి బదిలీపై ఈ పన్ను విధించడం జరుగుతుంది. మే 26 నాటికి అమెరికా ప్రతినిధుల సభలో బిల్లు ఆమోదం పొందేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. జూలై 4 (అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం) నాటికి దీనిని చట్టంగా మార్చడానికి ప్రయత్నాలు జరుగుతాయి. అంటే, అది ఆమోదం పొందితే, జూలై నుండే డబ్బు పంపడంపై 5% పన్ను ప్రారంభమవుతుంది

## అభివృద్ధి దిశగా తెలంగాణ పథకాలు

కరీంనగర్,మే19 : దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్నో బృహత్తరమైన పథకాలు ప్రవేశపెట్టి ఏ ప్రభుత్వమూ ఎన్నడూ చేయని అభివృద్ధిని సిఎం రేవంత్ రెడ్డి చేసి చూపుతున్నారని ఎమ్మెల్యే, చీఫ్ విప్ ఆది శ్రీనివాస్ వివరించారు. రైతులకు రుణమాఫీ వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని స్పష్టం చేశారు. ఇది చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనేక సంక్షేమకార్యక్రమాల్లో దళితులకు పెద్దపీట వేస్తూ వారికి సహకారం అందిస్తున్నామని అన్నారు. నిరుద్యోగులైన యువతీ యువకులకు ఉపాధి అందించాలనే లక్ష్యంతో రాజీవ్ యువ వికాసం అమలు చేయబోతున్నారని గుర్తుచేశారు. ఇకపోతే ధాన్యం కొనుగోళ్లకు విస్తృతంగా ఏర్పాట్లు చేశామని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని వెల్లడించారు. మార్కెట్ యార్డులో కొనుగోళ్లకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర మేరకు కొనుగోలు చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# పిల్లల్లో చక్కెర వినియోగాన్ని తగ్గించండి..

**బడుల్లో షుగర్ బోర్డులు ఏర్పాటుచేయండి: సీబీఎస్ఈ**
**అనుబంధ పాఠశాలలకు సీబీఎస్ఈ సూచన**



న్యూఢిల్లీ: అధిక చక్కెర వినియోగాన్ని తగ్గించడంపై విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు బడుల్లో చక్కెర (షుగర్) బోర్డులు ఏర్పాటు చేయాలని సీబీఎస్ఈ తన అనుబంధ పాఠశాలలను కోరింది. ఇటీవల కాలంలో పిల్లల్లో సైతం టైప్ 2 మధుమేహం పెరుగుతున్న నేపథ్యంలో ఈ చర్యను చేపట్టింది. చక్కెర అధికంగా తినడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలపై తన అనుబంధ స్కూళ్లకు రాసిన లేఖలో ఆందోళన వ్యక్తం చేసింది. పంచదార కలిగిన చిరు తిండ్లు, పానీయాలు, ప్యాక్ చేసిన ఆహారం స్కూళ్ల ప్రాంగణాల్లో సులువుగా దొరకడం వల్లే బాలబాలికల్లో మధుమేహం కేసులు పెరుగుతున్నాయని తెలిపింది. దీని వల్ల ఊబకాయం, దంత సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలనూ వారు ఎదుర్కొంటున్నారని చెప్పింది. బడుల్లో ఏర్పాటు చేసే షుగర్ బోర్డుల్లో రోజువారీ తీసుకోవాల్సిన పంచదార పరిమితి, జంక్ ఫుడ్, సాఫ్ట్ డ్రింక్స్‌ల్లో ఉండే చక్కెర స్థాయిలు, చక్కెర వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను ప్రదర్శించాలని పేర్కొంది.

# యువత కలల సాకారమే మా ప్రభుత్వ లక్ష్యం



**యువతకు ఉపాధి చూపించడం కోసం**
**జాబ్ మేళాల నిర్వహణ**
**రానున్న రోజుల్లో గోదావరిఖని ని**
**సింగరేణి సిటీగా తీర్చిదిద్దుతాం**






గోదావరిఖని :యువత ఉపాధి కోసం సింగరేణి ఆధ్వర్యంలో జాబ్ మేళాల నిర్వహణ భేష్గోదావరిఖని మెగా జాబ్ మేళాలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ మరియు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సింగరేణి జాబ్ వేళాలో 3,000 మందికి ఉపాధి సీఎండి బలరామ్రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత నిరుద్యోగ యువతీ యువకుల కోసం 60 వేల ఖాళీలను గుర్తించి భర్తీ చేయడం జరిగిందని , ఇటువంటి జాబు మేళాల నిర్వహణ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ పేర్కొన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో గోదావరిఖనిలో ఆదివారం మే 18వ తేదీన నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఆయన రామగుండం శాసనసభ్యులు శ్రీ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , సింగరేణి సిఎండి ఎన్. బలరామ్ తో కలిసి ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు నేతృత్వంలో యువత ఉద్యోగ నియామకాల తో పాటు రాజీవ్ యువ వికాసం మరియు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా నైపుణ్యాలను పెంపొందిస్తూ, ఉపాధి కల్పనకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాల కనుగుణంగా ప్రభుత్వ సంస్థ సింగరేణి సహకారంతో యువతకి ఉపాధి కల్పించేందుకు గోదావరి ఖని లో నిర్వహించిన ఈ జాబ్ మేళా కోసం హైదరాబాదు నుంచి 100 ప్రైవేట్ సంస్థలని ఇక్కడికి రప్పించిన సింగరేణి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో యువత ప్రపంచంలో ఏ మూలన ఉద్యోగ అవకాశాలు ఉన్నా సరే వాటినిఅందిపుచ్చుకోవాలని ,కేవలం స్థానికంగానే ఉపాధి కోసం ప్రయత్నిస్తే అవకాశాలు తక్కువగా ఉంటాయని వారు పేర్కొన్నారు .రాజీవ్ గాంధీ సివిల్స్ అభయస్తం కార్యక్రమం ద్వారా రాష్ట్రానికి చెందిన యువతకు సివిల్స్ ఆకాంక్షలను సాకారం చేసుకోవడంలో విజయవంతమయ్యామని గుర్తు చేశారు .అలాగే ఒకప్పుడు ప్రముఖ నగరంగా ,పారిశ్రామిక కేంద్రంగా వెలుగొందిన గోదావరిఖని ప్రస్తుతం చిన్న పట్టణ స్థాయికి పడిపోయిందని ,మళ్లీ ఈ పట్టణాన్ని మహా నగరంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని,ముఖ్యంగా సింగరేణి కాలరీస్ తన కార్యకలాపాలను నిర్వహిస్తున్నందున సింగరేణి సిటీగా గుర్తింపు తీసుకొచ్చేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.. సింగరేణి సహకారంతో రానున్న రోజుల్లో నగరంలో పలు కీలక మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు .ప్రతి నిరుద్యోగి కూడా తమకు వచ్చిన అవకాశం వినియోగించుకుంటూ అంచెలంచెలుగా ఎదగాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అభిలాషించారు .కార్యక్రమంలో సింగరేణి చైర్మన్ మరియు ఎండి ఎన్ బలరాం మాట్లాడుతూ ఉద్యోగం లేని యువత కు సమాజంలో చిన్న చూపు ఉంటుందని , దాన్ని దూరం చేసి వారిలో ఆత్మవిశ్వాసం నింపేందుకు జాబ్ మేళా లను ఏర్పాటు చేసినట్లు వివరించారు .రానున్న రోజుల్లో సింగరేణి అన్ని ఏరియాల్లో ఇలాంటి జాబ్ మేళాలను సామాజిక బాధ్యత కార్యక్రమంగా ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.అలాగే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సింగరేణిలో 30 వినూత్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని వివరించారు అలాగే సింగరేణిలో అవినీతి ప్రక్షాళనకు కఠిన చర్యలు తీసుకున్నామన్నారు ముఖ్యంగా శ్రమజీవులైన కార్మికులను మోసగిస్తున్న అక్రమార్కులను కటకటాల వెనక్కి పంపిస్తున్నామని వివరించారు. మున్ముందు కూడా కార్మికులను మాయమాటలతో మోసగించే వారిని, వేధించే వారిని వదిలిపెట్టబోమన్నారు అలాగే సాయంత్రం జాబ్ మేళా ఫలితాలను వెల్లడిస్తూ మొత్తం 5100 మంది యువత హాజరుకాగా అందులో 3029 మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు కార్యక్రమంలో గుర్తింపు , ప్రాతినిధ్య, అధికారుల సంఘ నాయకులు రాజ్ కుమార్, సదానందం, నరసింహులు , ఏరియా జీఎం లలిత్ కుమార్ మాట్లాడారు.జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారికి ముఖ్య అతిథులు శ్రీహర్కర వేణుగోపాల్,మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , ఎన్. బలరామ్ నియామక పత్రాలు అందజేశారు .హైదరాబాద్ కంపెనీలను గోదావరిఖనికి తీసుకువచ్చి తమ పిల్లలకి ఉద్యోగ అవకాశాలు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి యాజమాన్యానికి స్థానికులు ధన్యవాదాలు తెలియజేశారు.

## నేడు ప్రపంచ తూనికలు, కొలతల దినోత్సవం




ప్రపంచ తూనికలు, కొలతల దినోత్సవం ప్రతి ఏట మే 20న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. 1875 సంవత్సరం మే 20న ప్రపంచ తూనికలు, కొలతల శాఖ స్థాపించినందువల్ల ఈ దినోత్సవంను జరుపుకుంటున్నారు.1875, మే 20న ప్రపంచంలోని 51 దేశాల ప్రతినిధులతో అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో ఒక సమావేశం జరిగింది.దాంతో మే 20వ తేదీని తూనికలు, కొలతల దినోత్సవంగా అమల్లోకి తీసుకొచ్చారు. కొనుగోలుదారులు, వినియోగదారుల రక్షణ కోసం, వారిని మోసాల నుంచి కాపాడేందుకు వివిధ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం,వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతి వస్తువు, పొందే సేవలు నాణ్యమైనవేనన్న నమ్మకం కలిగించడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం.

## మల్లెల మడుగు పంచాయతీ చింతకుంట గ్రామానికి విద్యుత్ సౌకర్యం ఆర్టీసీ బస్సు లు ఆపేలా చూడాలి

**ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి వినతి పత్రం అందజేసిన పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు పెద గోని ఆదిలక్ష్మి మరియు గ్రామస్తులు.**



అశ్వాపురం మే19: అశ్వాపురం మండలం మల్లెల మడుగు పంచాయతీ చింతకుంట గ్రామానికి విద్యుత్ సౌకర్యం ఆర్టీసీ బస్సు లు ఆపేలా చూడాలనీ కోరుతూ సోమవారం కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకురాలు పెదగొని ఆదిలక్ష్మి మాట్లాడుతూ జిల్లా పరిధిలోని అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని చింతకుంట గ్రామ ఆదివాసీలు మరియు గిరిజనేతరులు సుమారు 50 కుటుంబాల వరకు నివసిస్తున్నారని మెజార్టీ ఆదివాసీలు అయితే మా గ్రామంలో విద్యుత్ సౌకర్యం లేక చీకట్లోనే జీవించాల్సి వస్తోందన్నారు. దయచేసి చింతకుంట గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలి అదేవిధంగా చింతకుంట ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాఫ్ వద్ద మణుగూరు ఆర్టీసీ డిపో బస్సులు ఆపడం లేదనీ పిల్లాపాపలతో ప్రయాణాలకు చాలా ఇబ్బంది అవుతోందన్నారు. దయచేసి మణుగూరు డిపో ఆర్టీసీ డిఎం కి చింతకుంట గ్రామం వద్ద బస్సులు నిలిపే విధంగా తగు చర్యలు చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ ని కోరినట్లు ఆమె తెలిపారు. చింతకుంట గ్రామస్తులు సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులపై మంత్రులు గుర్రు...

హైదరాబాద్, మే 19: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత మంత్రులకు, ఉన్నతాధికారులకు మధ్య అంతగా పొసగడంలేదన్న వార్తలు విన్పిస్తున్నాయి. మంత్రులు, అధికారుల మధ్య ఎక్కడా సమన్వయం కుదరడంలేదన్న వార్తలు ఇప్పుడు సచివాలయ వర్గాల్లో హాట్ టాపిగ్గా మారాయి. మంత్రుల సూచనల మేరకు పని చేయాల్సిన ఉన్నతాధికారులు నిబంధనల సాకుతో వాటిని ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న టాక్ వినిపిస్తోంది.పదిమంది మంత్రుల్లో మెజారిటీ మంత్రులకు ఇలాంటి అనుభవాలే ఎదురయ్యా యన్న గుసగుసలు సచివాలయ వర్గాల్లో వినిపిస్తున్నాయ్.. మంత్రు లుగా ఉన్న తమ మాట కూడా తమ శాఖ అధికారులే వినకపోతే ఇంకెవరి మాట వింటారంటూ అమాత్యులు ఫైర్ అవుతున్నారట. మంత్రులు-అధికారులు పాలు, నీళ్లలా కలిసిపోయి పరిపాలనను పరుగులు పెట్టించాల్సింది పోయి? ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఇద్దరి మధ్య గ్యాప్ రోజు రోజుకి పెరిగిపోతుందట.దీంతో కొంతమంది మంత్రులు..తమ తమ పేషీల్లో పనిచేస్తున్న ఉన్నతాధి కారులపై ఏకంగా ముఖ్యమంత్రికి ఫిర్యాదు కూడా చేసినట్లు తెలుస్తోం ది. సంక్షేమ పథకాలు, వాటి అమలు కోసం ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. సంక్షేమ పథకాలపై, పాలనలో తమ మార్కు వేసుకునేలా మంత్రులు పావులు కదుపుతున్నా అధికారులు మాత్రం.. అమాత్యుల ఆదేశాలను ఎక్కడికక్కడ బ్రేకులు వేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయా శాఖల్లో గుస గుసలు విన్పిస్తున్నాయి.ప్రభుత్వ ప్రాధాన్యతలు ఒకటైతే అధికారుల ప్రాధాన్యతలు మరోలా ఉంటుం డడంతో ఆ ప్రభావం పాలనపై స్పష్టంగా కనిపిస్తుందన్న చర్చ సచివాలయవర్గాల్లో జరుగుతోంది. ఇటీవల మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్ కనీసం సంబంధిత మంత్రి సీతక్కకి సమాచారం ఇవ్వకుండా టెండర్లను రద్దు చేయడం ఇప్పుడు హాట్ హాట్ గా మారింది. ఈ విషయం తెలిసిన మంత్రి సీతక్క?సదరు అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.అయితే ఆది తనకు సంబంధం లేదని.. పై అధికారులునిర్ణయం తీసుకున్నారంటూ సదరు అధికారి చెప్పినట్లు తెలిసింది. ఇక టూరిజం పాలసీ విషయం లోను సంబంధిత శాఖ మంత్రికి తెలియకుండానే పాలసీలో మార్పులు చేయడంతో పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆశాఖ ఉన్నతాధికారిపై అసహనం వ్యక్తం చేశారనే టాక్ అప్పట్లో వినిపించింది .. అటు ఎక్సైజ్ శాఖలోనూ నిబంధనలను బూచిగా చూపిస్తూ అధికారులు మంత్రి మాట వినడం లేదట .. ఇక ఆర్ ఆండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇటీవల కొన్ని పనులను చేసిపెట్టాలని ఆదేశించినా సదరు ఉన్నతాధికారి ఆ పనులు చేయడం సాధ్యంకాదని మంత్రి ముందే స్పష్టం చేశారట.ఫలానా పని చేయాలని తాను చెప్పినా అధికారి సాధ్యంకాదని చెప్పడంతో మంత్రి సైతం సైలెంట్ గా ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని తెలుస్తోం ది. ఇక ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు కూడా తన శాఖల పరిధిలోని ఓ ఉన్నతాధికారికి ఎలాంటి ఆదేశాలు ఇవ్వాలన్నా.. ఆయన ఎప్పుడు ఎలా రియాక్ట్ అవుతారో అర్థం కాక తల పట్టుకుంటున్నారట ? అటు ఇరిగేషన్ శాఖలో కూడా ఉన్నతాధికారి వ్యవహరించిన తీరు గతంలో చర్చనీయాంశంగా మారిందట.సదరు అధికారి కి మంత్రి కాల్ చేసినా రెస్పాండ్ కాకపోవడం అప్పట్లో హాట్ టాపిక్ గా మారిం ది.ఇదంతా ఒక ఎత్తైతే మరికొందరు మంత్రులు తమ శాఖ అధికారులకు ఇతర మంత్రులెవరూఎలాంటి ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోవద్దని హుకుం జారీ చేస్తున్నారట .. దేనితో ఆయా శాఖలా ఉన్నతాధికారులెవరూ ఇతర మంత్రుల కాల్స్ కూడా అటెండ్ అవ్వడం లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి. మంత్రులు, అధికారులు సమన్వయంతో కలిసి పని చేస్తేనే అప్పుడప్పుడూ సమస్యలు పరిష్కరం కావడంలో కొంత జాప్యం జరుగుతుంటుంది. కానీ అధికారులు, మంత్రుల మధ్య అసలు సమన్వయమే లేకుండా వ్యవహరిస్తుండడంతో ఆ ప్రభావం పాలనపై స్పష్టంగా కనిపిస్తోంది. ఇలా కొంతమంది ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్న తీరుతో అమాత్యులు కూడా వారి తీరుపై ఎలా వ్యవహరించాలన్న దానిపై మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం.అంతేకాదు?తమ తమ పేషీల్లో కొన్ని ఫైల్స్ క్లియరెన్స్ కూడా తమ అనుమతి, ప్రమేయం లేకుండా నేరుగా సీఎంవో కార్యాలయంతోనే కొందరు అధికారులు సంప్రదిస్తు క్లియర్ చేసుకోవడంపైన కూడా మంత్రులు తీవ్ర ఆగ్రహం తో తమలో తామే గింజుకుంటున్నారట.తమ పేషీల్లోనే పనిచేస్తూ తమకే తెలియ కుండా నేరుగా సీఎంవో ఆఫీసు నుంచే ఉన్నతాధికారులు పనిచేస్తుం డడాన్ని అమాత్యులు జీర్ణించులేకపోతున్నా రట.. ఓ మంత్రి పని తీరుపై ఫిర్యాదులు రావడంతో ఆ శాఖ ఫైల్స్ ను సీఎం రేవంతే నేరు గా పరిశీలిస్తున్నారన్న టాక్ సచివాలయవర్గాల్లో కలకలం రేపు తోంది ? అయితే తమ తమ శాఖలపై అమాత్యులు పట్టు సాధించక పోవడంతోనే అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న చర్చ కూడా వినిపిస్తోంది. ఏదేమైనా ఈ వ్యవహారం మాత్రం సచివాలయం లో తీవ్ర చర్చకు దారితీస్తుందిమరి ఇప్పటికైనా మంత్రుల పేషీల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులు మినిస్టర్స్ ఆదేశాలను పాటిస్తారా? లేక ఎప్పటిలాగే డోంట్ కేర్ అనే రీతిలోనే ఉంటారా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మంత్రుల మాట వినని అలాంటి ఉన్నతాధికారులపై సీఎం రేవంత్ ఎలాంటి స్టెప్స్ తీసుకోబోతున్నారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.


# పోలీస్ వాహనాలకు పెట్రో బకాయిలు



అదిలాబాద్, మే 19: తెలంగాణలో పోలీసు శాఖ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. పోలీస్ వాహనాలకు పెట్రోల్, డీజిల్ సరఫరా నిలిచిపోవడంతోపాటు, స్టేషన్ నిర్వహణ, వాహన మరమ్మతులకు సంబంధించిన బిల్లులు చెల్లింపులు పెండింగ్‌లో ఉండడం వల్ల పోలీసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో, ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పోలీస్ కమిషనరేట్‌లు, ఎస్పీ కార్యాలయాల్లో స్పష్టంగా కనిపిస్తోంది.పోలీస్ వాహనాలకు ఇంధన సరఫరా కొరత రాష్ట్రవ్యాప్తంగా సమస్యగా మారింది. జనవరి 2025 నుంచి పెట్రోల్, డీజిల్ బిల్లులు చెల్లించకపోవడంతో ఇంధన సరఫరాదారులు సేవలు నిలిపివేస్తున్నారు. కరీంనగర్ కమిషనరేట్‌లో రూ. కోటికి పైగా బిల్లులు పెండింగ్‌లో ఉండగా, సిరిసిల్ల, రామగుండం ప్రాంతాల్లో రూ.40 లక్షలకు పైగా బకాయిలు పేరుకుపోయాయి. ఈ నేపథ్యంలో, అత్యవసర పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపడం కష్టతరంగా మారింది.పోలీస్ స్టేషన్‌ల నిర్వహణకు కేటాయించాల్సిన బడ్జెట్ కూడా గత మూడు నెలలుగా అందడం లేదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని రెండు కమిషనరేట్‌లు, రెండు ఎస్పీ కార్యాలయాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. స్టేషన్‌లలో కనీస సౌకర్యాలైన కార్యాలయ సామగ్రి, విద్యుత్ బిల్లులు, ఇతర నిత్యావసరాలకు కూడా నిధులు అందక, సిబ్బంది సొంత ఖర్చులతో ఈ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. .పోలీస్ వాహనాల మరమ్మతులకు సంబంధించిన బిల్లులు కూడా చెల్లించకపోవడంతో, వాహనాలు రిపేర్ కాకుండా గ్యారేజీల్లోనే ఉంటున్నాయి. దీనివల్ల అత్యవసర సమయాల్లో పెట్రోలింగ్, నేర నియంత్రణ వంటి కీలక విధులు దెబ్బతింటున్నాయి. కొన్ని సందర్భాల్లో, పోలీసులు సొంత డబ్బుతో రిపేర్‌లు చేయించి, బిల్లులు సమర్పించిన తర్వాత సర్దుబాటు చేసుకునే పరిస్థితి నెలకొంది.నిధుల కొరతతో పోలీసు సిబ్బంది తమ సొంత జేబుల నుంచి ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇంధనం, స్టేషన్ నిర్వహణ, వాహన రిపేర్‌ల కోసం ఖర్చు చేసిన డబ్బును తిరిగి పొందడానికి నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. ఈ ఆర్థిక ఒత్తిడి వల్ల పోలీసుల ఉత్సాహం, విధి నిర్వహణపై ప్రభావం పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ అధికారులు కోరుతున్నారు. బిల్లుల చెల్లింపులు, బడ్జెట్ కేటాయింపులను వేగవంతం చేయాలని, లేకపోతే రాష్ట్రంలో చట్టబద్ధత, శాంతిభద్రతల నిర్వహణపై మరింత ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ పోలీసు శాఖ ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం వల్ల రోజువారీ కార్యకలాపాలు, నేర నియంత్రణ ప్రభావితమవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని, నిధుల కేటాయింపు, బిల్లుల చెల్లింపు ప్రక్రియను సరళతరం చేయాల్సిన అవసరం ఉంది.

# రమణీయం.. సుదర్శన నారసింహ యాగం

**-రెండో రోజు ఘనంగా శ్రీ మద్ రామాయణ మహా యాగం**





మందమర్రి:మే 19 :శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి రజతోత్సవ వేడుకల సందర్భంగా మిథిలా ప్రాంగణంలో సోమవారం రమణీయంగా సుదర్శన నారసింహ హోమం నిర్వహించారు. యాగశాలలో తీర్థ గోష్టి ప్రారంభించిన శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి అనంతరం మిథిలా ప్రాంగణంలో శ్రీ సుదర్శన నారసింహ యాగం ఆరంభానికి మంగళ శాసనం అందించారు. అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించడం కోటి సూర్య ప్రభల భగవానుడి ప్రకాశం వల్లే తొలగి పోతాయని చెప్పారు. ప్రహ్లాదుడు అపారమైన భక్తి ప్రపత్తులు కలిగిన వాడని, ఆ అపర భక్తుడి కోసమే విష్ణువు నారసింహుడి రూపంలో వచ్చి హిరణ్యకశిపుడిని అంతం చేసిన విధానాన్ని జీయర్ స్వామి ఈ సందర్భంగా చాలా విశదీకరించారు. విష్ణు తత్వాన్ని చూపుతూ.. సన్మార్గంలో నడిపించే వాడు సుదర్శనుడు. సుదర్శన భగవానుడు అని చెప్పారు. ఆరాధిస్తే ప్రతి వస్తువులో ప్రతి చోటా దేవుడు ఉంటాడని జీయర్ స్వామి ఉద్బోధించారు. ఇష్టి శాలలో ఈ యాగానికి పూర్ణాహుతి ప్రకటించిన అనంతరం.. యాగశాల హోమ గుండం వద్ద సైతం పూర్ణాహుతి హవనంతో కార్యక్రమం ముగిసినట్లు ప్రకటించారు.కార్యక్రమంలో యాజ్ఞికులు సముద్రాల శ్రీనివాస చార్యులు, గోవర్ధనగిరి అనంతచారీ, కుమారాచార్యులు నవీన్ చార్యులు, శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి స్థానా చార్యులు డింగరి కృష్ణ చైతన్య చార్యులు, శ్రీకాంతా చార్యులు, నరసింహ చార్యులు, ఆలయ ధర్మకర్త దివంగత సురేందర్ రావు కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు, హనుమాన్ దీక్ష స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతికి బిఆర్ఎస్ ప్రత్యేక కృషి
### మాజీ మంత్రి ఎర్రబెల్లి వెల్లడి

జనగామ,మే19 : పల్లె పట్టణ ప్రగతి కార్యాక్రమాలను ఉమ్మడి వరంగల్ జిల్లాలో పటిష్టంగా నిర్వహించామని, కానీ ప్రస్తుం గ్ఆమాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక కార్యక్రమాలు విజయం సాధించాయి. గ్రామాలను పచ్చగా,పరిశుభ్రంగా నిలిపేందుకు అధికారులు కృషి చేసారు. ప్రజాప్రతినిధులు, అధికారుల ఆశయానికి అడుగులు పడ్డాయి. సమీక్షలు, సమావేశాలు నిర్వహించి సర్పంచ్‌లను పురమాయించడంతో గ్రామాల అభివృద్ధిపై ప్రజలు దృష్టి సారించారు. గ్రామంలో గ్రామ పారిశుద్ధ్య కమిటీని ఏర్పాటు చేశాం. అందులో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు సభ్యులుగా ఉండేలా చర్యలు తీసుకున్నాం. ఎన్నికల హామీలో లేని అనేక సంక్షేమ పథకాలు, అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎర్రబెల్లి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం విస్మరించిందని, 24గంటల ఉచిత విద్యుత్ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఎర్రబెల్లి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు రైతాంగానికి 24గంటల ఉచిత కరంటు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. సమైక్య రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి 24గంటల ఉచిత కరంటు అందించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రైతుల కళ్లలో వెలుగులు చూడాలన్న లక్ష్యంతో కేసీఆర్ నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పడితే కరంటు కష్టాలు ఏర్పడుతాయన్న ఆంధ్ర పాలకుల విమర్శలకు దీటుగా 24గంటల ఉచిత కరంటు ఇచ్చి చూపారని అన్నారు. రైతాంగానికి కరంటు సమస్య తలెత్తకుండా ఎక్కడికక్కడ

## మంచిని పెంచుకోవాలి !


తిరుమల,మే19 : సర్వ ప్రాణికోటికీ నేను మిత్రుణ్ని అని తెలిసినవాడు శాంతి పొందుతాడని శ్రీకృష్ణ ఉవాచ. ' ఎందుకంటే ఈ భూమండలం మీదున్న ప్రాణకోటితోనే మన జీవనం పెనవేసుకుని ఉంది.అలాగా తోటివారిని గౌరవిస్తూ వారితో కలసిమెలసి బతకడం నేర్చుకోవాలి. నాకు వారంతా తెలుసు' అనే అహంభావం కాదు, 'వారందరికీ నేను తెలుసు' అనుకోవడంలోఎంతో సంతోషం ఉంటుంది. నిస్వార్థమైన ప్రేమ గల హృదయ కవాటాలు ఎప్పుడూ తెరుచుకునే ఉంటాయి. అసంఖ్యాక మిత్రుల్ని అవి ఆహ్వానిస్తాయి. నాలుగు మంచి మాటల వల్ల పోయేదేముంది– అహం తప్ప! బాధాతప్త హృదయానికి ఊరట కలిగించేది స్నేహస్పర్శ ఒక్కటే. అది ఆర్ద్రమైన సానుభూతికి స్పష్టమైన సంకేతం. అటువంటి విజయం సాధించినవారికి– ఒక్క అభినందన, మెచ్చుకోలు నిరంతర విజయ పరంపర కలిగిస్తాయి. సమస్తమూ శుభంగా సుఖంగా ఉండాలన్న అభిలాషను మన సనాతన ధర్మం ప్రస్ఫుటం చేస్తుంది. నలుదిశలా జ్ఞానకాంతులు ప్రసరించినప్పుడు, మనిషిలో ఆ తేజం ప్రతిఫలిస్తుంది. అటువంటి వికాసాన్నే అతడు ఆహ్వానించాలి. సానుకూల దృక్పథాన్ని అలవరచుకుంటే– మనసులో స్వార్థానికి, ద్వేషానికి తావు ఉండదు. కాలం ఇచ్చే అవకాశాల్ని అందిపుచ్చుకోవాలే తప్ప, సాటివారివి దోచుకోకూడదు. అదే విశ్వహిత కాంక్ష!శ్రీకృష్ణ పరమాత్మ గోవర్ధన గిరిని తన చిటికెన వేలితో ఎత్తి పట్టుకున్నప్పుడు, అక్కడి జనమంతా నిశ్చింతగా ఆ పర్వతం కిందకు వెళ్లి తలదాచుకున్నారు. అది తమమీద పడుతుందని అనుమానించినవారు బయటే ఉండిపోయి, ఇంద్రుడు సృష్టించిన రాళ్లవాన బారినపడ్డారు. కృష్ణభక్తులకు నమ్మకమే శ్రీరామరక్ష అయింది. విశ్వాసాన్ని మనిషి ఇతరుల నుంచి సాధించుకోగలగాలి.

# కల్వకుంట్ల ఫ్యామిలీ పాలిటిక్స్...




హైదరాబాద్, మే 19,: బీఆర్ఎస్ పగ్గాలతో పాటు కేసీఆర్ రాజకీయ వారసత్వం కోసం వారసుల మధ్య ఆధిపత్య పోరు సాగుతున్నట్టు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కేసీఆర్ కుమారుడు కేటీఆర్, కుమార్తె కవితల మధ్య కనిపించని కోల్డ్ వార్ సాగుతున్నట్టు బీఆర్ఎస్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ కుటుంబంలో పార్టీ పగ్గాలను చేపట్టే విషయంలో బయటకు కనిపించని పోరు సాగుతోందని కేటీఆర్, కవితల మధ్య దూరం పెరుగుతోందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పార్టీలో పక్కన బెట్టేందుకు సొంత సోదరుడు కేటీఆర్ ప్రయత్నిస్తున్నారనే అనుమానాలు బీఆర్ఎస్ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.కేసీఆర్ కుటుంబానికి సన్నిహితంగా ఉండే పార్టీ నాయకుడు ఒకరు ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్ పార్టీని నియంత్రించడం ప్రారంభించారని, కేసీఆర్ పార్టీ రోజువారీ కార్యకలాపాలలో దాదాపుగా చురుకుగా పాల్గొనడం ఆపేశారని వివరించారు.కేటీఆర్ త్వరలోనే బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించవచ్చని, కేసీఆర్ రానున్న కాలంలో జాతీయ స్థాయిలో బీఆర్ఎస్ జాతీయ పార్టీ అధ్యక్షుడిగా మళ్లీ నియమితులవుతారని పార్టీలో చర్చ జరుగుతోంది" అని ఆ నాయకుడు వివరించారు.కేసీఆర్ మేనల్లుడు, మాజీ మంత్రి హరీశ్ రావు పార్టీ అధ్యక్షుడిని చేస్తే కేటీఆర్ నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. "గత రెండు దశాబ్దాలుగా తాను కేసిఆర్‌కు విధేయుడిగా ఉన్నానని, ఆయన తీసుకునే ఏ నిర్ణయాన్నైనా అంగీకరిస్తాను" అని హరీష్ రావు అన్నారు.బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కేటీఆర్ ?కేసీఆర్‌కు సహజ రాజకీయ వారసుడని చెప్పారు. "పార్టీలోని ప్రతి నేత, కార్యకర్తకు అది తెలుసని కేటీఆర్ నిస్సందేహంగా సమర్థుడైన నాయకుడని, ఆయనకు పార్టీ క్యాడర్‌లో ఆమోదం ఉంది" అని ఓ టెలివిజన్ ఛానెల్‌లో జరిగిన చర్చలో అన్నారు.మరోవైపు కేసీఆర్ కుమార్తె కవిత తనను తాను నాయకురాలిగా ప్రకటించుకోవడం ప్రారంభించారు. గత కొన్ని వారాలుగా ఆమె రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో విస్తృతంగా పర్యటిస్తూ, ఓబిసిలు మరియు మహిళల సమస్యలపై మాట్లాడుతున్నారు.కవిత చర్యలు స్పష్టంగా కేటీఆర్‌కు చికాకు కలిగించింది, తన సోదరి పార్టీలో ప్రత్యామ్నాయ అధికార కేంద్రంగా అవ్వాలని కోరుకోవడం లేదు" అని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారు.ఢిల్లీ మద్యం కుంభకోణంలో కవితను సీబీఐ అరెస్ట్ చేయడం, ఈడీ దర్యాప్తు ఎదుర్కోవడం, మద్యం కుంభకోణంలో జైలు శిక్ష అనుభవించడం వల్ల 2024 లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందని కేటీఆర్ భావిస్తున్నారని" అని పార్టీ నేత వివరణ ఇచ్చారు.తెలంగాణ జాగృతి అనే బీఆర్ఎస్ సంస్కృతి విభాగానికి నేతృత్వం వహిస్తున్న కవితను 2024 మార్చి 15న సిబిఐ ఢిల్లీ మద్యం విధాన కేసులో అరెస్టు చేసి, ఆగస్టు 27న జైలు నుండి విడుదల చేశారు.జైలు నుండి విడుదలైన కొన్ని నెలల తర్వాత కొంతకాలం నిశ్శబ్దంగా ఉన్న కవిత పార్టీలో తిరిగి రాజకీయాల్లో చురుకుగా పాల్గొనడం ప్రారంభించారు. జిల్లాల పర్యటనలు చేపట్టింది. తన రాజకీయ స్థానాన్ని తిరిగి పొందేందుకు ఆమె ఓబిసిల తరపున పోరాటాన్ని భుజానికి ఎత్తుకున్నారు.తెలంగాణ జాగృతి తరపున కవిత జనవరి 3న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్‌లో పెద్ద ర్యాలీ నిర్వహించి, విద్య మరియు ఉద్యోగాలలో ఓబిసిలకు 42% రిజర్వేషన్లను డిమాండ్ చేశారు. ఆమె తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల సర్వేలోని అసమానతలను లేవనెత్తి, అసెంబ్లీ ప్రాంగణంలో ఓబిసి నేత జ్యోతిబా పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది.కవితకు ఓబీసీలపై కొత్తగా వచ్చిన ప్రేమ, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఆమెకు ఎప్పుడూ లేదని ఈ పరిణామాలపై కేటీఆర్‌కు చాలా చికాకుగా ఉన్నారని, ఓబీసీలలో ఆమెకు దక్కుతున్న ఆకర్షణను ఆయన సహించలేకపోతున్నారని" అని రాజకీయ విశ్లేషకుడు మొహమ్మద్ జాకీర్ అన్నారు.ఏప్రిల్ 27న వరంగల్‌లోని ఎల్కతుర్తిలో జరిగిన పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలలో భాగంగా జరిగిన బీఆర్ఎస్ ర్యాలీలో కవితకు ఎలాంటి ప్రాముఖ్యత ఇవ్వలేదు. "ర్యాలీలోని వేదికతో పాటు ఇతర ప్రాంతాలలో కేసీఆర్, కేటీఆర్ కటౌట్లు చిత్రాలు మాత్రమే ఉన్నాయి.వాటిలో కవిత చిత్రం ఒక్కటి కూడా లేదు" అని బీఆర్ఎస్ నాయకుడు గుర్తు చేశారు.మే 1న ఆమె నివాసంలో జరిగిన మే డే వేడుకలలో కవిత చేసిన ప్రకటన కూడా కుటుంబంలో అంతర్గత పోరును క్లైమాక్స్‌కు చేర్చింది. "భౌగోళిక తెలంగాణ రాష్ట్రం సాధించినా సామాజిక తెలంగాణ ప్రజలకు అందలేదు" అని కవిత అన్నారు.బీఆర్ఎస్ పాలనలో రైతుబంధు పథకం కింద రైతులకు ఎకరానికి రూ. 10,000 సహాయం అందించారని, ఒక రైతుకు 10 ఎకరాలు ఉంటే, ఆయనకు రూ. 1 లక్ష వచ్చేదని, భూమి లేని వ్యవసాయ కూలీలకు న్యాయం చేయడంలో మనం విఫలమయ్యాము" అని కవిత అన్నారు.సమాజంలోని ఈ అసమానతను తొలగించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, "సామాజిక తెలంగాణ" సాధించడానికి పోరాడాలని కవిత పిలుపునిచ్చారు. పార్టీకి నేతృత్వం వహించేందుకు సిద్ధమవుతున్న కేటీఆర్‌కు ఇది పెద్ద ఇబ్బందిగా మారింది.కేటీఆర్ "ఆమె ప్రకటనను ఆయన తిరస్కరించలేదు అని, అలా చేస్తే అది ఓబీసీలను వ్యతిరేకించడానికి దారితీస్తుందని ఆమెకు మద్దతుగా ఆయన ఏదైనా ప్రకటన విడుదల చేస్తే, ఆమె నాయకత్వాన్ని అంగీకరించడమే అవుతుంది " అని జాకీర్ అన్నారు.కొద్ది వారాలుగా సోషల్ మీడియాతో పాటు ప్రాంతీయ డిజిటల్ మీడియా సైట్లలో కవిత పార్టీలో తిరుగుబాటు చేస్తోందని, ఆమెకు ముఖ్యమైన స్థానం ఇవ్వకపోవడం వల్ల అని కథనాలు వచ్చాయి.ఒక వెబ్‌సైట్ కవిత రియల్ ఎస్టేట్ వ్యాపారంలోకి దిగి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నుంచి లబ్ది పొందాలని భావిస్తున్నారని ఆరోపిస్తే, మరో డిజిటల్ మీడియా సైట్ ఆమెను మరో వైఎస్ షర్మిలగా వర్ణించింది.మే 10న విలేఖరులతో మాట్లాడుతూ, తనపై జరుగుతున్న ప్రతికూల ప్రచారం వెనుక ఎవరు ఉన్నారో తనకు బాగా తెలుసునని కవిత అన్నారు. "నేను ఆరు నెలలు జైలులో బాధపడటం చాలదు కదా? నన్ను మరింత బాధపెట్టాలనుకుంటున్నారా?" అని ఆమె అబద్ధాలను వ్యాప్తి చేసేవారిని అడిగారు. తనకు వ్యతిరేకంగా దురుద్దేశ్యంతో వార్తలు వ్యాప్తి చేస్తున్న వారి గురించి తనకు తెలుసునని, సరైన సమయంలో వారిని బహిర్గతం చేస్తానని ఆమె చెప్పారు.కవిత ఇటీవల "సామాజిక తెలంగాణ" ప్రచారాన్ని సమర్థించారు. 47 నియోజకవర్గాల పర్యటనలో కలిసిన ప్రజల అభిప్రాయాలను మాత్రమే వ్యక్తం చేసినట్టు చెప్పారు. తనపై జరుగుతున్న అబద్ధ ప్రచారానికి బీఆర్ఎస్ స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రత్యర్థులు మరింతగా రెచ్చగొట్టబడితే మరింత బలంగా తీవ్రంగా స్పందిస్తానని హెచ్చరించారు.కవితకు దగ్గరగా ఉన్న మరో బీఆర్ఎస్ నేత, కవిత జిల్లా పర్యటనల సమయంలో ఆమె నిర్వహించే ఏ సమావేశాలకు హాజరు కావద్దని కేటీఆర్ పార్టీ జిల్లా యూనిట్లకు సూచనలు ఇచ్చారని అన్నారు.గత నెల కవిత కామారెడ్డి జిల్లాను సందర్శించినప్పుడు, జిల్లా పార్టీ అధ్యక్షుడు మరియు కామారెడ్డి మాజీ ఎమ్మెల్యేతో సహా బీఆర్ఎస్ నేతలు ఎవరూ హాజరు కాలేదు. సోమవారం ఆమె ములుగుకు వచ్చినప్పుడు కూడా స్థానిక బీఆర్ఎస్ నేతలు ఆమెను పట్టించుకోలేదు, ఇది గతంలో ఎప్పుడూ జరగలేదు" అని పార్టీ నేత వివరించారు. పార్టీలోని తాజా పరిణామాలపై వ్యాఖ్యానించడానికి కేటీఆర్ అందుబాటులోకి రాలేదు.


# యూట్యూబర్ జ్యోతికి షాక్.. ఇన్‌స్టా ఖాతా సస్పెండ్



ఢిల్లీ,:గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు బిగ్ షాక్ తగిలింది. పాక్ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్‌తో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో ఆమె ఇన్‌స్టాగ్రామ్ ఖాతా సస్పెండ్ అయ్యింది. ఆమె ఖాతాను మెటా బ్లాక్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఇన్‌స్టా ఖాతా బ్లాక్ అయినప్పటికీ ఆమె యూట్యూబ్ ఛానల్ మాత్రం అందుబాటులోనే ఉంది. పాకిస్థాన్‌కు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలతో హర్యానాకు చెందిన ట్రావెల్ వ్లాగర్ జ్యోతి మల్హోత్రా ను అధికారులు శనివారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆమె 'ట్రావెల్ విత్ జో' పేరుతో యూట్యూబ్ ఛానెల్ నడుపుతోంది. కమిషన్ ఏజెంట్ల ద్వారా వీసా పొందిన జ్యోతి 2023లో పాక్‌ను సందర్శించింది. ఆమె ఎవరికీ అనుమానం రాకుండా పాక్ అధికారులకు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు తేలింది. ఈ కేసులో జ్యోతి మల్హోత్రా ట్రావెల్ వ్లాగర్‌తో కలిసి పని చేస్తున్నట్లు గుర్తించారు. మరో ఐదుగురితో కలిసి ముఠాగా ఏర్పడి హర్యానా, పంజాబ్ నుంచి ఇన్ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మన దేశంలోని కీలక ప్రాంతాలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాక్‌తో పంచుకున్నట్లు తేలింది. అంతేకాదు ఓ పాక్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్‌తో సన్నిహితంగా మెలుగుతున్నట్లు కూడా తేలింది. అతడితో ఆమె అంతర్జాతీయ ట్రిప్‌కు కూడా వెళ్లింది. ఇండోనేషియాలోని బాలికి విహారయాత్రకు వెళ్లి వచ్చినట్లు దర్యాప్తు అధికారులు తెలిపారు. జ్యోతిపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 152 సహా పలు సెక్షన్ల కింద అభియోగాలు మోపారు. ఇక దర్యాప్తులో తాను తప్పు చేసినట్లు జ్యోతి రాతపూర్వ కంగా అంగీకరించినట్లు సమాచారం. జ్యోతితోపాటు మరో ఐదుగురి గుట్టును కూడా అధికారులు బయటపెట్టారు. వారందరినీ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కేసు విచారణలో విస్తుపోయే విషయాలు వెల్లడయ్యాయి. పహల్గాం ఉగ్రదాడి జరగడానికి కొన్ని నెలల ముందు ఆమె ఆ ప్రాంతాన్ని సందర్శించినట్లు దర్యాప్తులో తేలింది. అంతేకాదు అక్కడ వీడియోలు తీసినట్లు కూడా అధికారులు గుర్తించారు. ఆ వీడియోలను పాక్ ఏజెంట్లతో పంచుకున్నట్లు భావిస్తున్నారు. దీనిపై అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పహల్గాం ఉగ్రదాడికి దాదాపు మూడు నెలల ముందు ఆమె తరచూ జమ్ము కశ్మీర్‌లో పర్యటించినట్లు కూడా అధికారులు గుర్తించారు. ఒకసారి చైనాకు కూడా వెళ్లొచ్చినట్లు తేలింది.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి
### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి19:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన అక్కపురం రాజయ్య సింగాపూర్ గ్రామ శివారులో తనకు చెందిన భూమి సింగరేణి ఓపెన్ కాస్టులో పోయిందని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన కామెర లక్ష్మి, మేస్త్రి కీర్తిమాల తమకు సొంత ఇంటి స్థలం ఉందని, ఇందిరమ్మ ఇండ్ల పథకంను వర్తింప చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులుఅందజేశారు. హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామానికి చెందిన తిప్పని సాయితేజ తనకు గల భూమి ఆక్రమణకు గురవుతుందని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం రైల్వే స్టేషన్ రడగంబాలబస్తీకి చెందిన యాదారి కవిత తమ వార్డులో అంగన్వాడీ కేంద్రం దూరంగా ఉండడంతో పిల్లలు ఇబ్బంది పడుతున్నారని, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మినీ అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట




మండల కేంద్రానికి చెందిన గొల్లపల్లి మేఘన జాతీయ రహదారి ఏర్పాటులో భాగంగా తన భూమి కోల్పోతున్నానని, బాధితుల జాబితాలో తన వివరాలు లేవని, నమోదు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తన దరఖాస్తులో మందమర్రి మండల శివారులోని ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించి స్వాధీన పరుచుకుని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కమాన్ పూర్ ఇన్చార్జి ఎం పి ఓ గా శంకర్.

కమాన్ పూర్మే 19. కమాన్ పూర్ మండల ఇన్చార్జి మండల పంచాయతీ అధి కారి గా అంబటి శంకర్ ను నియమిస్తూ ఎంపీడీవో గంగాల లలితాదేవి ఉత్తర్వులను జారీ చేశారు. ఇక్కడ మండల పంచాయతీ అధికారిగా పని చేసిన కాటం భాస్కర్ ఈనెల 7న నర్సంపేట మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వెళ్లారు. ఆయన వెళ్ళిన తర్వాత ఎవరిని కేటాయించకపోవడంతో జూలపల్లి గ్రామ పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న అంబటి శంకర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం నుండి ఈ ఉత్తర్వులు అమలులోకి వస్తాయని ఎంపీడీవో తెలిపారు.

# భవిత కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించాలి
### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ మే 19: దివ్యాంగ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్లలో అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కరీంనగర్ ముఖరంపుర లోని భవిత సెంటర్ ను సోమవారం సందర్శించారు. ఇక్కడ పెయింటింగ్ పనులను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. పిల్లలను ఆకట్టుకునేలా పెయింటింగ్ పనులు చేపట్టాలని అన్నారు. సెంటర్ చుట్టూ పచ్చదనం ఉండేలా మొక్కలు నాటాలని, పిల్లలు ఆడుకునేందుకు ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల బోధన కోసం అవసరమైన అన్ని పరికరాలు, స్టడీ మెటీరియల్ తెప్పించాలని ఆదేశించారు. రెయిలింగ్, ర్యాంపు రాంప్ వంటివి పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. ఫిజియోథెరపిస్టు కచ్చితంగా కేంద్రానికి వచ్చేలా చూడాలని అన్నారు. జిల్లాలోని హుజురాబాద్, చొప్పదండి, మానకొండూర్, తిమ్మాపూర్ భవిత కేంద్రాల్లోనూ ఇదే విధంగా పెయింటింగ్ పనులను చేయించాలని అన్నారు. భవిత సెంటర్లలో వాల్



పెయింటింగ్స్, ప్లే వే మెటీరియల్ ఏర్పాటు చేయడంతో పాటు చదువుకోవడానికి, ఆటలాడుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. భవిత సెంటర్ల ఆధునీకరించే పనులు త్వరగా పూర్తిచేసి జూన్ 1 నుండి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. దివ్యాంగ విద్యార్థులను ఈ కేంద్రాల్లో చేర్పించి వారి మనోవికాస అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిసిడిఓ కృపారాణి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

### మిర్చి రైతులకు స్టోరేజీలను ఇవ్వాలి

గుంటూరు,మే19 : మిర్చి రైతులను ఆదుకునేందుకు కార్యాచరణ చేపట్టాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ధర తగ్గిపోతుందని శీతల గిడ్డంగుల్లో నిల్వ చేసుకుందామంటే వాటి యజమానులు కూడా ఇష్టారాజ్యంగా అద్దెలు పెంచారని జిల్లా రైతు సంఘం నాయకులు విమర్శించారు. అక్రమంగా వసూళ్లు చేస్తున్నా అధికారులు, పాలకవర్గం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిం చారు. అధిక కమీషన్, మచ్చుల పేరుతో మిర్చియార్డులో అధిక వసూళ్ల దోపిడీని అరికట్టాలని అన్నారు. ఇప్పటినుంచే చర్యలు తీసుకుని వచ్చే మార్కెట్ నాటికి పక్కా ప్రణాళిక అమలు చేయాలన్నా రు. కోల్డ్‌స్టోరేజ్‌లో సన్న, చిన్నకారు రైతులకు రుణ సౌకర్యం కల్పించాలని, మార్క్‌ఫెడ్‌కు వేయి కోట్లు కేటాయించి కొనుగోళు ప్రారంభించాలని అన్నారు. అలాగే కల్తీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు రూ.50 వేలు పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు.

### నేటి నుండి కొండగట్టులో పెద్ద హనుమాన్ జయంతి
### తరలివస్తున్న భక్తులు

కొడిమ్యాలమే 19: మల్యాల మండలం కొండగట్టు లో నేటినుండి పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగబోతున్నాయి ప్రతి యేటా జరిగే ఈ జయంతి ఉత్సవాలకు మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జిల్లా ల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతారు. ఇప్పటికే భక్తులు మాలవిరమణ కు వస్తున్నారు. దారులన్నీ శ్రీరామ జయరామ జయ జయరామ అన్న నామంతో మార్మోగుతుంది. అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు సరిపడా లడ్డు కౌంటర్లను ఏర్పాటు చేశారు. దీనితో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

# బావురుమంటోన్న 'బర్లీ' రైతులు

## కొనుగోలుదారుల కోసం ఎదురుచూపులు

## తెగనమ్ముకోవాల్సిన దుస్థితి



ఒంగోలు : కొనుగోలు చేసే వారు లేక బ్లాక్ బర్లీ పొగాకు రైతులు బావురుమంటున్నారు. కొనుగోలుదారుల కోసం ఎదురు చూస్తున్నారు. వారు నిర్ణయించిన ధరకు తెగనమ్ముకోవాల్సి వస్తోంది. దీంతో, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పొగాకుపై ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు సమీక్ష చేశారు. పొగాకు పంటను కొనుగోలు చేయాలని, గిట్టుబాటు ధరలు వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. బర్లీ పొగాకుకు క్వింటాలుకు రూ.12,500 ధర కల్పించాలని నిర్దేశించారు. అయినా, ధరలో మార్పులేదు. వర్జీనియా పొగాకును రైతులు వేలం కేంద్రాలకు తెస్తే ఎంతోకొంతకు కొంటున్నారు. బర్లీ పొగాకును ఇతర పంటల మాదిరిగానే రైతులు ఇళ్ల వద్దనే అమ్ముకోవాల్సి వస్తోంది. పందిళ్లలో ఆరపెట్టారు. వ్యాపారులు వస్తేనే దాన్ని తీసి ప్రాసెస్ చేస్తున్నారు. ఈ పొగాకును కొనేందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదు. దీంతో, రైతులు ఆందోళనతో రోడ్డెక్కుతున్నారు. ఈ పొగాకును ప్రకాశం జిల్లాలోని ఉత్తర ప్రాంతం, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో 96 వేల ఎకరాల్లో సాగు చేశారు. గతేడాది క్వింటాలుకు రూ.18 వేలు ధర పలికింది ఇండియన్ టుబాకో కంపెనీ (ఐటిసి)తోపాటు ఇతర కంపెనీలూ కొన్నాయి. దీంతో, ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగింది. ఇప్పుడు ఈ పొగాకు పంట ఎక్కువగా ఉందనే కారణంతోపాటు ఎగుమతులు లేవనే పేరుతో కొనుగోళ్లు ఆపేశారు. దీంతో, క్వింటాలు ధర రూ.8 వేలకు పడిపోయింది. రైతులు ఎకరాకు లక్ష దాకా పెట్టుబడి పెట్టారు. వాతావరణం అనుకూలంగా లేనందున దిగుబడి తగ్గింది. అకాల వర్షాలూ పొగాకు సాగును కోలుకోలేని దెబ్బతీశాయి. ఎకరాకు పది క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. కనీసం రూ.15 వేలకు కొంటేనే పెట్టుబడి ఖర్చయినా వస్తుందని రైతులు అంటున్నారు. వ్యాపారుల సిండికేట్‌తో వర్జీనియా పొగాకు రైతులకూ తప్పని కష్టాలు: వర్జీనియా పొగాకు పండించిన రైతులకూ ఈ ఏడాది కష్టాలు తప్పడం లేదు. వేలం కేంద్రాల్లో కొనుగోలు చేస్తున్నా ధర గిట్టుబాటు కావడం లేదు. వ్యాపారులు సిండికేట్ అవుతున్నారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.280 కనిష్ట ధర రూ.200 మాత్రమే ఇస్తున్నారు. రైతులకు గిట్టుబాటు కావడం లేదు. ధరలు పెంచాలని రైతులు కోరుతుంటే పొగాకు నాణ్యత లేదంటూ వ్యాపారులు సాకులు చెప్తున్నారు. రోజూ వేలం కేంద్రాలకు వస్తోన్న పొగాకులో 25 శాతంపైగా బేళ్లను కొనకుండా .తిరస్కరిస్తున్నారు. వేలం ప్రారంభమై రెండు నెలలవుతోం ది. వర్జీనియా పొగాకు మన రాష్ట్రంతోపాటు ,కర్ణాటకలోనూ పండిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోనే ఎక్కువ గా సాగవుతోంది ఈ ఏడాది రాష్ట్రంలో 140 మిలియన్ కిలోలకు అనుమతి ఇచ్చారు. ఎకరాకు లక్షన్నరకుపైగా పెట్టుబడి పెట్టారు. కౌలు రైతులకు కౌలు రూపంలో మరో రూ.25 వేలు అదనంగా భారం పెరిగింది. గరిష్ట ధర కిలోకు రూ.300లకుపైగానే ఆశించారు. దక్షిణాది నల్లరేగడి నేలల్లో పండించిన వర్జీనియా పొగాకును శుక్రవారం నాటికి 1,35,58,599 కిలోలు కొనుగోలు చేశారు. ఇప్పటి వరకూ సగటు ధర రూ.254,75 మాత్రమే ఉంది. శుక్రవారం నాటి సగటు ధర రూ.245.62 ఉంది. గత సగటు ధర కూడా రాలేదు. 1129 బేళ్లను కొనకుండా తిరస్కరించారు. తేలిక నేలల్లో పండించిన వర్జీనియా పొగాకును శుక్రవారం నాటికి 1,56,18,328 కిలోలు కొనుగోలు చేశారు. సగటు ధర రూ.258.63 ఉంది. శుక్రవారం సగటు ధర రూ.246.42కే పరిమితం అయ్యింది. 843 బేళ్లను కొనకుండా తిరస్కరించారు. వ్యాపారులు పది నుంచి 18 మంది మాత్రమే వేలంలో పాల్గంటున్నారుప్రభుత్వ రంగ సంస్థల ప్రవేశమే ప్రత్యామ్నాయం: వర్జీనియా పొగాకు వేలం కేంద్రాల్లోగానీ, బర్లీ పొగాకు మార్కెట్‌లోకిగానీ కేవలం వ్యాపారులపై ఆధారపడితే రైతులకు మేలు జరగదు. వేలల కేంద్రాల్లో పోటీ పెరగాలంటే ప్రభుత్వరంగ సంస్థలను దించడమే ఏకైక ప్రత్యామ్నాయం. గతంలో వ్యాపారులు కొనని సందర్భాల్లో పొగాకు ఉత్పత్తిదారుల సమాఖ్యకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇచ్చి కొనుగోలు చేయించింది. అప్పుడు రైతులకు గిట్టుబాలు ధర వచ్చింది. సంక్షోభ సమయాల్లో పొగాకు బోర్డును, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ (ఎస్‌టిసి)ను కూడా రంగంలోకి దిగి కొనుగోలు చేసిన సందర్భాలు గతంలో ఉన్నాయి. ఇప్పుడూ అదే విధంగా చేయాలని, గిట్టుబాటు ధర కల్పించాలని పొగాకు రైతులు కోరుతున్నారు.

## చకచకా పూరీ జగన్నాథ రథచక్రాల తయారీ



పూరీ :పూరీ జగన్నాథుని రథయాత్ర సమీపించినందున శ్రీక్షేత్ర పాలనా కార్యాలయంలో జగన్నాథ, బలభద్ర, సుభద్రల మూడు రథాల 42 చక్రాల పనులు చకచకా జరుగుతున్నాయి. ఉదయం 7 నుంచి రాత్రి 8 గంటలకు సేవాయత్లు నిష్టగా ఈ పనులు నిర్వహిస్తున్నారు. చక్రాలకు ఇరుసుల అమరిక తర్వాత రథాల ప్రాకారాల నిర్మాణాలు జరుగుతాయి. చిత్రకార్ సేవాయత్లు రథాలపై అమర్చే బల్లలపై దేవతా చిత్రాలు చెక్కుతున్నారు.

## చిరుధాన్యాలతో పెద్ద ప్రయోజనాలు



ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఇప్పుడు చాలామంది ఆహారంలో చిరుధాన్యాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు, ఊదలు, అండు కొర్ర, అరికెలు, సామలు వంటి చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటున్నారు. వీటిలో విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్, ఫైబర్ లాంటి పోషకాలు మెండుగా ఉంటాయి. చిరుధాన్యాలను తినడం వల్ల పలు వ్యాధులు దరిచేరవు. అయితే ఏయే చిరుధాన్యాలు ఏయే వ్యాధులను తగ్గిస్తాయో ఒకసారి చూద్దాం.

కొర్ర : నరాల బలహీనత, మానసిక వ్యాధులు, ఆర్థరైటిస్, పార్కిన్సన్, మూర్ఛ వ్యాధులను దూరం చేస్తాయి.


అరికెలు : రక్తహీనత, షుగర్, మలబద్దకం, రక్తశుద్ధి, నిద్ర లేమి సమస్యలను దరి చేరనీయవు. ఊదలు: లివర్ సమస్యలు,కిడ్నీ బలహీ నత, అధిక కొలెస్ట్రాల్, కామెర్ల వంటి అనారోగ్య సమస్యలను తగ్గిస్తా యి. సామలు : పీసీఓడీ, సంతానలేమి, అండాశయ సమస్యలు తగ్గి స్తాయి. అండుకొర్ర : జీర్ణ సమస్యలు, రక్తపోటు, థైరాయిడ్, కంటి సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. జొన్నలు : గుండె సంబం ధిత వ్యాధులను దూరం చేస్తాయి. ఊబకాయం, షుగర్‌ను నియంత్రి స్తాయి. సజ్జలు : ఆస్తమా, యాస్మా, ఇమ్యూనిటీ సమస్యలు, రక్తహీనత ను దూరం చేస్తాయి. రాగులు : ఎముకల బలం, కాల్షియం లోపం, డయాబెటిస్, బరువు పెరగడానికి ఉపయోగకరంగా ఉంటాయి.

# నేరస్తులను గుర్తించేందుకు నయా టెక్నాలజీ

వరంగల్, మే 19: రాష్ట్రంలో పెరిగిపోతున్న నేరాలను కట్టడి చేయడం తో పాటు నేరస్తులను గుర్తించడానికి తెలంగాణ ప్రభుత్వం కొత్త టెక్నాలజీకి శ్రీకారం చుట్టింది. గతంలో ఉన్న ఫింగర్ ప్రింట్ టెక్నాల జీనిఅప్ గ్రేడ్ చేస్తూ కొత్తగా ఆటోమేటెడ్ మల్టీమోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ (ఏఎంఎఫ్పిఐ) సిస్టంను అందుబాటులోకి తెచ్చింది. దేశంలోనే తొలిసారి తెలంగాణ పోలీసులు నేరస్తుల్ని గుర్తించడానికి కొత్త విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. క్రిమినల్స్‌ను గుర్తించేం దుకు ఆటోమెటేడ్ మల్టీ మోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు.ఆధునిక సాంకేతిక వ్యవస్థతో నేరస్తులను సులభంగా, వేగంగా గుర్తించవచ్చని పోలీస్ అధికారులు చెబుతున్నారు. ఈ విధానాన్ని మొదట పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో కొన్ని సెలెక్టెడ్ స్టేషన్లలో అమలు చేశారు. అది సక్సెస్ కావడంతో విడతల వారీగా అన్ని స్టేషన్లలో వినియోగంలోకి తెచ్చేలా కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రంలో దొంగతనాలు, మర్డర్లు, దాడులు.. ఇలా వివిధ రకాల నేరాలు జరిగినప్పుడు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి ఫింగర్ ప్రింట్స్ సేకరించేవారు. ఆల్రెడీ వారి వద్ద భద్రపరిచి ఉన్న ఫింగర్ ప్రింట్స్ తో వాటిని సరిపోల్చి చూసేవారు. కొన్ని సందర్భాల్లో నిందితులను గుర్తించడంలో ఇబ్బందులు ఎదురయ్యేవి. దీంతోనే తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఆటోమేటెడ్ మల్టీమోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ (ఏఎంఎఫ్పిఐ) సిస్టంను అందుబాటులోకి తెచ్చారు. ఈ విధానంలో నేరస్తుల ఫింగర్ ప్రింట్స్ తో పాటు ఇక నుంచి ఐరిస్, ఫేస్, ఫుట్ ప్రింట్స్ (పాద ముద్రలు) కూడా సేకరించి ప్రత్యేక డేటాబేస్ లో భద్రపరుస్తారు. రాష్ట్రంలో ఎక్కడైనా రాబరీలు, హత్యలు, ఇతర అఘాయిత్యాలు జరిగినప్పుడు నేర పరిశోధనలో భాగంగా అనుమానితుల ఫింగర్ ప్రింట్స్, ఐరిస్, ఫేస్, ఫుట్ ప్రింట్స్ ను సేకరించి, డేటా బేస్ లో ఉన్న ప్రింట్స్ తో పోల్చి చూస్తారు. దీంతో నేర పరిశోధనతో పాటు నిందితులను గుర్తించడం ఈజీ అవుతుందని పోలీసులు చెబుతున్నారు.

దేశంలోనే తొలిసారి: ఆటోమేటెడ్ మల్టీమోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ (ఏఎంఎఫ్పిఐ) సిస్టం దేశంలో ఎక్కడా అమలులో లేదు. పారిస్‌లాంటి అభివృద్ధి చెందినదేశాల్లో ఈ విధానాన్ని వినియో గిస్తుండగా, అదే తీరుగా తెలంగాణ ఫింగర్ ప్రింట్ విభాగాన్ని అప్ గ్రేడ్ చేసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. అక్కడ నేరస్తులను గుర్తిం చేందుకు ఈ సిస్టం ఎంతగానో ఉ పయోగపడుతుండగా, దేశంలో తొలిసారి తెలంగాణలో అమలు చేసేందుకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు తెలంగాణలో మొదట నాలుగు స్టేషన్లలో పైలట్ ప్రాజెక్టుగా ఈ సిస్టంనుఅమలు చేశారు. ఇందులోహైదరాబాద్‌కమిషనరేట్ లో రెండు స్టేషన్లు, సిద్దిపేట కమిషనరేట్ లో ఒకటి, వరంగల్ కమిషనరేట్ లోని హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో ఈ సిస్టంనుఅమలుచేసి పరీక్షిం చారు. ముందుగా ఆయా స్టేషన్ల సిబ్బందికి ట్రైనింగ్ కూడా ఇచ్చారు. అనంతరం వారు వివిధ నేరాలు జరిగినప్పుడు ఈ ఏఎంఎఫ్పిఐ సిస్టంను వినియోగించి సక్సెస్ అయ్యారు. దీంతో ఈ సిస్టంను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు పోలీసు ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నారు. తెలంగాణ పోలీసులు ఈ ఆటోమేటెడ్ మల్టీమోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ టెక్నాలజీని దశల వారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు స్టేషన్లలో ఈ విధానం సక్సెస్ కాగా.. ఇప్పుడు విడత వారీగా రాష్ట్రమంతటా ఈ సిస్టంను విస్తరించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఫస్ట్ ఫేజ్ లో భాగంగా వరంగల్ కమిషనరేట్ లోని తొమ్మిది స్టేషన్లలో ఈ సిస్టంను వినియోగించేందుకు ఏర్పాట్లు చేశారు. వరంగల్ సెంట్రల్ జోన్ పరిధిలోని ఆరు స్టేషన్లు, ఈస్ట్ జోన్ లో రెండు, వెస్ట్ జోన్ లో ఒక స్టేషన్ ను ఎంపిక చేసి, మొదట వాటిలో వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణ ఫింగర్ ప్రింట్ వింగ్ నుంచి ఆటోమేటెడ్ మల్టీమోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టంకు సంబంధించిన పరికరాలు వరంగల్ కమిషనరేట్ కు చేరుకోగా.. వాటిని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సంబంధిత ఫింగర్ ప్రింట్ విభాగం సిబ్బందికి అందజేశారు. ఇప్పటికే వరంగల్ కమిషనరేట్ సిబ్బందికి ఈ సిస్టంపై పూర్తిస్థాయిలో శిక్షణ అందించామని, ఇకపై నేరస్తులను పట్టుకోవడం మరింత సులువు అవుతుందని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ వివరించారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన



కమాన్ పూర్ మే 19: కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి పల్లె గ్రామంలో సోమవారం ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కమాన్ పూర్ కు చెందిన వేద పండితులు గడియారం సత్యనారాయణ శర్మ గడియారం మనోజ్ శర్మ గడియారం వేదుశర్మల ఆధ్వర్యంలో ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛాలా మధ్య అమ్మవారిని ఆలయంలో ప్రతిష్ట చేశారు. పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, మరియు నిత్య పూజ మూల మంత్ర భవనములు, మంత్ర ప్రతిష్టాపన శాంతి హోమము నిర్వహించారు. ఉద్వాసన బ్రాహ్మణ ఆశీర్వచనము తీర్థ ప్రసాదర వితరణ నిర్వహించారు. అలాగే పిల్లి పల్లె చెందిన ముదిరాజ్ మహిళ లు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి వద్ద పూజలు నిర్వహించా రు. తమ కుటుంబాలను చల్లగా చూడాలని పంటలు సమృద్ధిగా పండాల ని అమ్మ వారిని వేడుకున్నారు. సోమవారంతో పెద్దమ్మ తల్లి ప్రతిష్టాపన కార్యక్రమం పూర్తయింది. మళ్లీ జూన్ 1 నుండి 5వ తేదీ వరకు పూర్తిస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దని నిర్వాహకులు తెలిపారు. నూతన ఆలయం నిర్మించడంతో ఈ ప్రాంతానికి శోభ సంతరించుకుంది. అలాగే రెండు రోజులపాటు ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించగా పిల్లి పల్లెలో పండుగ వాతావరణం ఎలా ఉంది. ఈ ఉత్సవాలకు గాను పట్టణ ప్రాంతాల నుండి పిల్లి పల్లె గ్రామస్తులు తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు.

## ఓ అండ్ ఎం పనులపై మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష

అమరావతి: ఓ అండ్ ఎం పనుల పై ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ అధికారులతో, మంత్రి నిమ్మల రామానాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్, కడా కమిషనర్ రాంసుందర్ రెడ్డి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిఈ లు, ఎస్ఈ లు మరియు ఇతర ఉన్నతాధికారులు హజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ వందల,వేల కోట్లు పెట్టి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువలు, డ్రైన్స్, నిర్మిస్తే గత ప్రభుత్వం మెయింటెన్స్ కూడా లేకుండా గాలికొదిలేసింది. ఇరిగేషన్ పనులు, నిర్వహణ మరియు మరమ్మత్తుల కోసం చంద్రబాబు విడుదల చేసిన రూ.344కోట్లు సద్వినియోగం చేసుకునేలా ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించాం. తూడు, గుర్రపుడెక్క, పూడికతీత వంటి అత్యవసర పనులు కోసం 10లక్షలు దాటితే, కాలయాపన లేకుండా, 7 రోజుల్లోనే పూర్తయ్యేలా, షార్ట్ టెండర్లు పిలవాలని ఆదేశించాం. రూ.10లక్షల లోపు ఉన్న పనులను, సాగు నీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టుకోవచ్చు. గత ప్రభుత్వంలో కనీసం కాలువల్లో తట్ట మట్టి తీయకపోగా, షట్టర్లు,డోర్లు, గేట్లకు మరమ్మత్తులు చేయకపోగా, గ్రీజు కూడా పెట్టలేదు. గత ప్రభుత్వం తప్పిదాలను సరిచేసుకుంటూ, ఇరిగేషన్ రంగాన్ని గాడిలో పెడుతున్నాం. 2025 ఖరీఫ్ ప్రారంభానికి ముందు మే నెలాఖరుకు పూర్తయ్యే లక్ష్యంగా నిర్వహణ మరియు మరమ్మత్తు పనులను చేపట్టాలని అన్నారు. పనులను సకాలంలో పూర్తిచేయడానికి చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండెంట్ ఇంజనీర్లు నిరంతరంగా పర్యవేక్షణ చేయాలని అన్నారు.

### ధాన్యాన్ని తరలించే వరకు జరిగేదే లేదు..

## రోడ్డుపై చిట్కుల్ రైతుల నిరసన





చిలిపిచెడ్, మే 19 : అధికారుల తీరు పట్ల చిట్కుల్ రైతులు నిరసన బాట పట్టారు. మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలం రైతులు వరి ధాన్యం తరలించడం లేదని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ చిట్కుల్ గ్రామంలో ధాన్యం తరలించడంలో జాప్యం చేయడం, ధాన్యం బస్తాకు మూడు కిలోల తరుగు తీయడం పట్ల నిరసిస్తూ మెదక్-సంగారెడ్డి రహదారిపై రైతులు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. రైతులు రోడ్డు ఎక్కడంతో ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో పోలీస్ సిబ్బంది నర్సింహులు అక్కడికి చేరుకొని తహసీల్దార్,ఏవీఎంతో ఫోన్‌లో మాట్లాడి రైతులను సముదాయించారు. ధాన్యాన్ని తరలించే వరకు రోడ్డుపై నుంచి జరిగేది లేదని రైతులు భీష్మించుకు కూర్చున్నారు. తహసీల్దార్ డౌన్ డౌన్ అంటూ రైతులు రోడ్డుపై నినాదాలు చేశారు. తహసీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడి ధాన్యం తరలించేందుకు చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ నిరసనలో రైతులు తదితరలు పాల్గొన్నారు. మొలక వచ్చిన ధాన్యం చూపుతున్న రైతు..: రైతు కొన్యాల రవి మొలక వచ్చిన ధాన్యాన్ని చూపుతూ తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలన్నాడు. వరి కోసి నెల అవుతుంది. సగం మంది రైతుల కుప్పలు కూడా అయిపోలేదు. కాంటా వేసిన ధాన్యాన్ని కూడా పది రోజులుగా ఆపుతున్నరు. వర్షానికి ధాన్యం తడిసి మొలకెత్తుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.

## భక్తుల తాకిడితో కుంభమేళాను
# తలపిస్తున్న కాళేశ్వరం



**కాళేశ్వరం,:** సోమవారం ఉదయం నుండే పుష్కర స్నానాల కోసం భక్తులు పెద్ద సంఖ్యలో కాళేశ్వరానికి చేరుకుంటుంన్నారు. ఉదయం నుండే వేలాదిగా భక్తులు పుష్కర స్నానాలు ఆచరించడానికి తరలివస్తున్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భక్తులు తెల్లవారుజామునే చేరుకుంటున్నారు. కాళేశ్వరంలోని ప్రతి మూల కోణం భక్తులతో నిండిపోతోంది. ప్రధాన ఘాట్‌లు, స్నానాల ప్రాంతాలు, దేవాలయం పరిసరాలు జనసంద్రమయంగా మారాయి. ఇది కుంభ మేళాను తలపించేలా ఉంది. భక్తుల సౌకర్యార్థం అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడంతో పుష్కర స్నానాలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ ఉదయం నుండి సరస్వతి ఘాట్ లో పారిశుద్ధ్య, స్నానాలు ఘాట్లు పరిశీలంచారు.



ఏర్పాట్లు పై అధికారులకు అక్కడికక్కడే వాకి టాకి ద్వారా ఆదేశాలు జారీ చేస్తున్నారు.

# ఎగ్జిబిటర్స్ వర్సెస్ డిస్ట్రిబ్యూటర్స్
## జూన్ ఫస్ట్ నుంచి థియేటర్స్ బంద్




హైదరాబాద్, మే 19,: మూవీ లవర్స్‌కు ఇది నిజంగా షాకింగ్ న్యూస్. తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1 నుంచి థియేటర్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు మూవీ ఎగ్జిబిటర్స్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అద్దె ప్రాతిపదికన సినిమాలు ప్రదర్శించలేకపోవడంతో థియేటర్స్ బంద్ చేయాలని నిర్ణయించారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, సురేశ్ బాబు సహా 60 మంది ఎగ్జిబిటర్స్ హాజరయ్యారు. ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్స్ మధ్య చాలాకాలంగా పర్సంటేజీలపై చర్చ సాగుతోంది. రెంటల్ విధానంలో మూవీస్ ప్రదర్శించడం సాధ్యం కాదని ఎగ్జిబిటర్స్ వాదిస్తుంటే.. వారికి పర్సంటేజీలు ఇవ్వలేమని డిస్ట్రిబ్యూటర్స్ తేల్చిచెప్పారు. దీంతో ఇరువురి మధ్య ఆ సమస్య అలాగే ఉండిపోయింది. ఈ వ్యవహారం నిర్మాతలకు సైతం ఇబ్బందిగా మారుతోంది. ఈ క్రమంలో ఏర్పాటైన ఎగ్జిబిటర్ల సంయుక్త సమావేశంలో పర్సంటేజీలు, గవర్నమెంట్ పాలసీలపై చర్చించారు. నిర్మాతలకు లేఖ రాయాలని నిర్ణయించారు. పర్సంటైల్ విధానాన్ని గతంలో 3 భాగాలుగా డివైడ్ చేస్తూ తెలంగాణ ఎగ్జిబిటర్స్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వాటిని ఓసారి పరిశీలిస్తే..రూ.30 కోట్ల కంటే ఎక్కువగా నైజాం హక్కులు కలిగిన సినిమాలకు ఫస్ట్ వీక్ 75 శాతం డిస్ట్రిబ్యూటర్, 25 శాతం ఎగ్జిబిటర్.. సెకండ్ వీక్ 55 శాతం డిస్ట్రిబ్యూటర్, 45 శాతం ఎగ్జిబిటర్.. థర్డ్ వీక్ 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్.. నాలుగో వారం 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్ పర్సంటైల్‌గా ఉండేది.

రూ.10 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకూ నైజాం హక్కులు కలిగిన సినిమాలకు ఫస్ట్ వీక్ 60 శాతం డిస్ట్రిబ్యూటర్, 40 శాతం ఎగ్జిబిటర్.. సెకండ్ వీక్ 50 శాతం డిస్ట్రిబ్యూటర్, 50 శాతం ఎగ్జిబిటర్.. థర్డ్ వీక్ 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్.. నాలుగో వారం 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్ పర్సంటైల్‌గా ఉండాలి. రూ.10 కోట్ల లోపు నైజాం హక్కులు కలిగిన సినిమాలకు ఫస్ట్ వీక్ 50 శాతం డిస్ట్రిబ్యూటర్, 50 శాతం ఎగ్జిబిటర్.. సెకండ్ వీక్ 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్.. థర్డ్ వీక్ 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్‌కు ఉండేది. అలాగే.. పెద్ద, మీడియం సినిమాలకు 73 శాతం డిస్ట్రిబ్యూటర్, 27 శాతం ఎగ్జిబిటర్ తీసుకునేలా నిర్ణయించారు. తాజాగా.. ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్ మధ్య సమస్య తేలకపోవడంతో థియేటర్స్ బంద్ చేయాలని నిర్ణయించారు. వచ్చే నెల రిలీజ్ అయ్యే మూవీస్‌కు ఈ నిర్ణయం నిజంగా ఇబ్బందే అనే చెప్పాలి. జూన్‌లో భారీ మూవీస్మరోవైపు.. జూన్‌లో భారీ మూవీస్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేశారు. పవర్ స్టార్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న లేటెస్ట్ పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ 'హరిహర వీరమల్లు' జూన్ 12న రిలీజ్ కానుంది. అటు.. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రలు పోషించిన అవెయిటెడ్ మూవీ 'కుబేర' జూన్ 20న రిలీజ్ కానుంది. ఇక మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' సైతం జూన్ 27న రిలీజ్ కానున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. పాన్ ఇండియా మూవీస్ రిలీజ్ కావాల్సిన టైంలో థియేటర్స్ బంద్ అంటూ ఎగ్జిబిటర్స్ తీసుకున్న నిర్ణయం హాట్ టాపిక్‌గా మారింది.

## రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యం..
# అదుపుతప్పి కింద పడ్డ బైక్

**కుటుంబంతో సహా ప్రమాదానికి గురై ఎంజీఎం కు తరలింపు...**



జమ్మికుంటమే 19: రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యం కారణంగా ఒక కుటుంబం వరంగల్ హాస్పిటల్లో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుంది. వివరాల్లోకి వెళితే ఆదివారం రాత్రి ఏడున్నర సమయంలో పరకాలకు చెందిన దంపతులు కుమారుడితో సహా ద్విచక్ర వాహనంపై వీణవంక మండలంలోని ఒక శుభకార్య కార్యక్రమానికి హాజరుకావడానికి బయలుదేరారు. ఈ క్రమంలో వారు జమ్మికుంట మీదుగా జగ్గయ్యపల్లి, వల్బాపూర్ మార్గమధ్యలో రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యం కంకి బెండ్లు రాత్రి సమయంలో గమనించకపోవడంతో వారి ద్విచక్ర వాహనం అదుపుతప్పి క్రింద పడగా దంపతులిద్దరికీ వారి కుమారుడికి తీవ్ర గాయాలు అయ్యాయి ఆ సమయంలో అటుగా వెళుతున్న వాహనదారులు గమనించి 108,కి ఫోన్ చేయగా జమ్మికుంటకు చెందిన 108 అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన క్షతగాత్రులను పరిశీలించి పరిస్థితి గమనించి మెరుగైన వైద్యం కొరకు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.. ప్రమాదంపై స్పందించిన హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి. మాట్లాడుతూ దేశానికే అన్నం పెట్టే రైతులు ప్రమాదాలకు కారణం కావద్దని రైతులు వారి వారి కల్లాలలో మరియు వారికి కేటాయించిన స్థలాలలో మాత్రమే వరి ధాన్యాన్ని ఆరబెట్టాలని రోడ్లపై ధాన్యం మొక్కజొన్న లాంటివి ఎవరైనా ఆరబెడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..

# భవిష్యత్ మళ్ళీ బిఆర్ఎస్ దే
## మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్



కొడిమ్యాల, మే 19: మళ్ళీ భవిష్యత్ బి ఆర్ ఎస్ దే నని మాజీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం కొండగట్టు దర్శనానికి వస్తూ బృందావనం రీసార్ట్ లో టీ ఆర్ ఎస్ లో చేరిన వారికీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం పుట్టిన బీఆర్ఎస్ పార్టీయే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిందన్నారు. అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. భవిష్యత్ బిఆర్ఎస్ పార్టీదేనని, మళ్ళీ కేసీఆర్ యే ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. టిఆర్ఎస్ సర్కారు గత పది సంవత్సరాలలో చేసిన సంక్షేమం అభివృద్ధి ప్రతి గ్రామంలో గుర్తు చేసుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ శాసన సభ్యులు సుంకే రవిశంకర్ మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులుపులి వెంకటేష్ గౌడ్,మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాల్లు, దావా వసంత, తుల ఉమా, కొడిమ్యాల, మల్యాల మాజీ జడ్పిటిసిలు పునుగోటి ప్రశాంతి కృష్ణారావు, కొండపల్కల రామ్మోహన్రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, బోయినపల్లి, రామడుగు, మల్యాల పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, జితేందర్ రెడ్డి, జనగాం శ్రీనివాస్, నియోజకవర్గంలోని పాక్స్ చైర్మన్లు బోయినపల్లి మధుసూదన్ రావు, ఆయిల్నేని సాగర్ రావు, దూలం బాలగౌడ్, పోలు రాజేందర్, విద్యార్థి విభాగం జిల్లా కోఆర్డినేటర్ జావా మధుసూదన్ రెడ్డి, నాయకులు చిలుక రవీందర్, నాగి శేఖర్, కొంకటి శేఖర్, కొత్తూరి స్వామి, బండపల్లి అంజన్ కుమార్, కాయిత రాజు,లింగాగౌడ్, రమేష్ గౌడ్, ఏగుర్ల తిరుపతి గరిగంటి మల్లేశం బొడ్డురమేష్, నరేష్,రొడ్డ శరత్, చిర్ర సుధాకర్, సురభి సాగర్ రావు, పోచయ్య, దేవయ్య, మల్లయ్య, లక్ష్మణ్, చంద్రశేఖర్,రాకేష్, సల్మాన్, చందు, గంగ రాజం, శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# హనుమాన్ మాలధారుల రథం ఊరేగింపు



కమాన్ పూర్‌మే 19: కమాన్ పూర్ మండల కేంద్రంలో శ్రీ హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ విరమణ రథయాత్ర సోమవారం చేయడం జరిగింది. హనుమాన్ 41, 21,11 మాల వేసుకున్న స్వాములు శ్రీరామ నామ జపంతో కమాన్ పూర్ మండల కేంద్రాల్లోని పురవీధుల గుండా తిరుగుతూ శోభాయమానంగా శోభయాత్ర చేయడం జరిగింది. వీరు వివిధ హనుమాన్ మరియు ఆదివారహస్వామి ఆలయాల్లో మాలాధారణ ధరించి అందులోనే ఉంటూ నిత్యం పూజలు చేసి రామనామ స్మరణతో నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమంలో పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, జంగపల్లి అజయ్, చిర్ర సత్యం, దేవు నూరి చంద్రమౌళి, సుద్దాల కృష్ణమూర్తి, పొన్నం రాజు, బుర్ర రాజు, కొమ్ము శ్రీనివాస్, గుంపుల స్వామి, జంగపల్లి నాగరాజు, కాడి పేల్లి సుమన్, కమ్మగాని అనిల్ ,తాటికొండ లింగాచారి, చెన్నోజు చంద్రశేఖర్, నగునూరి అనిల్ గెల్లు లింగయ్య తదితరులు మాల ధారణ స్వాములు పాల్గొన్నారు. అలాగే చిన్నారి బుర్ర సాయి నిశాంత్ స్వామి శోభయాత్రలో భాగంగా కమాన్ పూర్ గ్రామంలో ఆంజనేయ స్వామి వేషధారణ వేసి అందరిని ఆకర్షించారు.

# పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి



నర్సంపేట మే 19: పుచ్చలపల్లి సుందరయ్య పోరాట స్ఫూర్తిని తీసుకొని ప్రతి వ్యక్తి కార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు పిలుపునిచ్చాడు. ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు,స్వాతంత్ర్య సమర యోధుడు. పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం దగ్గర సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ,కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో పుచ్చలపల్లి సుందరయ్యను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కులవ్యవస్థను నిరసించిన సుందరయ్య అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి, రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడని కొనియాడారు. సహచరులు పుచ్చలపల్లి సుందరయ్యను కామ్రేడ్ పి.ఎస్. అని పిలిచే వారని అన్నారు. సుందరయ్య మార్క్సిస్ట్ పార్టీ నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడని,స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడని వివరించాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐ ఎంలోని ముఖ్య నాయకురాలని,తెలంగాణ ప్రజల పోరాటం,పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడన్నాడు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడని,ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్లిన ఆదర్శ కమ్యూనిస్ట్ పార్టీ నేతగా అందరి మన్ననలు పొందాదన్నాడు. నిజాం పాలన కాలంలో సాగిన తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం ముఖ్యమైన ఘట్టమని ఆ పోరాటానికి నాయకత్వం వహించిన వాళ్లలో ముఖ్యులు సుందరయ్య అన్నాడు. పోరాటం చివరి దశలో 1948 నుండి 1952 వరకు సుందరయ్య అజ్ఞాతంలో గడిపారని,భూస్వామి విధానాలకు వ్యతిరేకంగా జాగిరిదారులకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన కమ్యూనిస్టు ఉద్యమ నేత అని అన్నారు. ఆయన చేసిన పోరాటంతో 10 లక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు. పేదల ఆకలి తీర్చేందుకు అంబలి కేంద్రాలను ఏర్పాటు చేశారని అన్నారు. పేదల నిత్యవసర అవసరాలు తీర్చేందుకు పట్టణం నుండి తన సైకిల్ పై నిత్యవసర వస్తువులు తెచ్చి గ్రామంలో పేదలకు పంపిణీ చేసేవారన్నారు. పేదల కోసం ఆసుపత్రి ఏర్పాటు చేశారని, యువకుల కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారన్నారు. 1930 లోనే సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి కుల వివక్షత వ్యతిరేకంగా పోరాడారన్నారు, ప్రజల భాగస్వామ్యంతో బందరు కాల్వ పూడిక తీసి రైతులకు మేలు చేశారన్నారు. ఆనాడే కూలి సంఘం,కర్షక సంఘం, కార్మిక సంఘాలను స్థాపించారని గుర్తు చేశారు. చివరి శ్వాస వరకు అను నిత్యం పేదప్రజల కోసం పోరాడిన సుందరయ్య పోరాట స్ఫూర్తిని పునికిపుచ్చుకొని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి,పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ,కంది కొండ రాజు బేంబెలి మలహాల్ రావు,కలకోట అనిల్, ఎండీ ఫరిదా,బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి,రుద్రరపు లక్ష్మి నాయకులు జగన్నాధం కార్తీక్,గణిపాక ఇంద్ర,యాక లక్ష్మి, ఎల్లయ్య,సంతోష్,సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన జ్యోస్న



తాండూర్: తాండూర్ మండల నూతన తహసీల్దార్‌గా జ్యోస్న శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. గతంలో బెల్లంపల్లిలో పనిచేసి తాండూర్ కు బదిలీ పై వచ్చారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ పఠాన్ ఆదిలాబాద్ కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్ జ్యోస్న మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కులం ఆదాయ ధ్రువ పత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది తో సమావేశమయ్యారు. సిబ్బంది అందరూ తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన తహసీల్దార్ కు పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు ఎజాజుద్దీన్,పద్మజా,రెవెన్యూ సిబ్బంది పద్మ,రాజేశ్వరి, శారదా,మహేందర్,అజయ్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ లో దారుణ హత్య
## ఐదు రోజులలో రెండవ దారుణం




మేడ్చల్: మేడ్చల్ పట్టణంలో ఐదు రోజులు గడవకు ముందే మరో దారుణ హత్య జరిగింది. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్న మోతిలాల్ (45)ను తన మేనత్త కొడుకు అయిన శంకర్ (35) సోమవారం ఉదయం కత్తితో దారుణంగా పొడిచి చంపాడు. ఆదివా రం రాత్రి శంకర్ మద్యం తాగి వచ్చి తాము నివాసం ఉండే సరస్వతి నగర్ పక్కనే ఉన్న రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్ మీద పడుకుంటే రైలు కింద పడి చనిపోతావని మోతిలాల్ హెచ్చరిస్తూ తన గృహానికి తెచ్చి విడిచిపెట్టాడు. ఈ విషయమై వారి మధ్య వాగ్వాదం జరిగింది. సోమవారం ఉదయం పని మీద బయటకు వచ్చిన మోతిలాల్ ను తిడుతూ వెనుక నుంచి వచ్చిన శంకర్ నడిరోడ్డు పైన పొడిచి చంపాడు. వెంటనే అక్కడి నుంచి పారిపోయాడు. ఘటనా సటానికి చేరుకున్న సీఐ సత్యనారాయణ, పోలీసులు విచారణ జరుపుతున్నారు.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.